
ఆంధ్రసచిత్రవారపత్రిక

8-10-76 * 75 పైసలు

దసరా సంచిక





మూడూచేరిన దట్టమైనకొబ్బరినారు తివాసి

ఎంతో తక్కువ వెల, చాలా విస్తారంగా ఉంటుంది.

మూడూచేరిన దట్టమైన కోయిర్ కార్పెట్ అందమైనది. మితవ్యయమైనవి. బాగా మన్నుతాయి. చెడతొక్కినా అందము చెక్కుచెదరదు. మీ గోడలకు బాగా నప్పుతాయి. మీ కుర్చీ బల్లలకు బాగా నప్పుతాయి. మీకు నచ్చిన డిజైనుకు, రంగుకు నప్పుతాయి. మీ గృహాలంకరణకు ఇంతకంటె మితవ్యయమైనది మరొకటి లేదు. ఇంతకంటే ఎక్కువ రంగులతో రమ్యమైనది వేరొకటి లేదు.

కోయిర్ కార్పెట్లు

మాటింగ్ • మోర్‌జోక్స్ • పైల్ కార్పెట్లు
మీ గృహాలంకరణకు లెక్కలేనన్ని మార్గాలు.

కోయర్ బోర్డు
కొచ్చిన్ 682016

శీఘ్రగతిని కాయర్‌కు అలవాటుపడండి.
మీ సమీపంలోగల కాయర్ డీలరుతో సంప్రతించండి.
కాయర్ బోర్డు షో రూమ్ & సేల్స్ డిపో :
బొంబాయి, న్యూఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బెంగుళూరు, కొచ్చిన్, మదురై, చండీఘర్, భువనేశ్వర్, హైదరాబాదు, జమ్ము మరియు దేశవ్యాప్తంగా అనుమతిపొందిన డీలర్లు.

SISTAS CB 3/76

తప్పక చూడండి!

శుభ చిత్రాలయ


ఆడవాళ్ళు అపనిందలు


స్క్రీన్‌ప్లే·దర్శకత్వం: బి.యస్.నారాయణ నిర్మాత: హెచ్.వి.చంద్రశేఖర్

సంగీతం: జి.కె.వెంకటేష్

శ్రీ ధనలక్ష్మి రిలీజ్




పూలతో
స్నానం చేస్తున్న
అనుభూతి కోసం
స్నానానికి
మహోత్తరమైన సబ్బు
కేవలం రూ. 1.47 పై.
(స్థానిక పన్నులు అదనం)
మైసూర్
జాస్మిన్
సబ్బు
గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరి, బెంగుళూరు వారి నాణ్యమైన ఉత్పాదన
మార్కెట్ చేయువారు: మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు


బోంబే డయింగ్
దుస్తుల్లోని అందగాడు
కళ్ళముందర కొస్తాడు
తియ్యటి తలపుల్ని
రేపుతూ
కాపితాన్ పాలియస్టర్ షర్టింగు వాడ్రిన్ పాలియస్టర్ సూటింగు
బోంబే డయింగ్


మధుర వంతమైన
పరాకాష్టమ
ప్యారీస్ మిఠాయిలు. రాత్రి భోజనం అయిన తరువాత
ఎంతో భోగ్యమైనవి. రుచికరమైన ప్యారీస్ రకాలను
చూడండి: చాక్‌లేట్ ఎక్‌లెయిర్స్. కోకోనట్
ఎక్‌లెయిర్స్. పైన్ ఆపిల్ లికర్స్. ఆరెంజ్ లికర్స్.
లాక్టోడాన్ టాన్స్ ఇంకా ఆరెంజ్
క్యాండీలు.
Parry's
PRS/2145 TEL
ప్యారీస్ జీవితాన్ని
మాధుర్యం చేస్తుంది!
ప్యారీస్ కన్ ఫెక్షనరీ లిమిటెడ్, మెడ్రాస్ 600 001.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు .
[1938-1972]

శుక్రవారం : 8-10-'76
నలనామ సం. ఆశ్వీయుజ శు పౌర్ణమి
సంపుటము 70 : సంచిక : 6

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
" ఆరుమాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు


ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003.

విషయానుక్రమణిక

లోకం పోకడ - ఊమెన్



మీ మరుగుదొడ్డిని చూసి మీకే సిగ్గుగా ఉందా?



మనలో చాలా మంది మన మరుగుదొడ్డి పరిస్థితిని చూసి ఇబ్బంది పడుతూంటారు. అదే ఒక సమస్య అయినట్టు. కానీ అంతకన్నా మించినది ఏమిటంటే:

అశుభ్రమైన మరుగు దొడ్డి క్రిములకు జీవనగృహం, రోగాలకు మూలాధారం. మీ కుటుంబం యొక్క ఆరోగ్యానికి ఒక గండం.

అందుకే అలాంటి అవకాశం రానివ్వకండి. మీ మరుగుదొడ్డి శుభ్రంగా ఉందని నిశ్చయమేనా? ప్రతి ఉదయం వస్తూ కూడా, మీ పనివాడు సరిగా శుభ్రపరుస్తున్నట్లేనా? లేక హడావిడిగా చేసేస్తున్నాడా? వీటిలో మీకు ఏమైనా అనుమానాలు ఉంటే, నివారణోపాయం స్యానిఫ్రెష్!

స్యానిఫ్రెష్—మరుగు దొడ్డిని బాగా శుభ్రపరిచేది

స్యానిఫ్రెష్ 3 విధాలుగా పనిచేస్తుంది:

1. స్యానిఫ్రెష్ మరకలను పోగొడుతుంది.

స్యానిఫ్రెష్ మీ మరుగు దొడ్డిని బాగా శుభ్రపరుస్తుంది. ఎలాంటి మరకలనయినా పోగొట్టే శక్తివంతమైన అంశాలను కలిగినది. తుప్పు మరకలను కూడా మాయం చేస్తుంది. మీ మరుగు దొడ్డి పరిశుభ్రంగా మెరుస్తూంటుంది!

2. స్యానిఫ్రెష్ క్రిములను సంహరిస్తుంది.

అశుభ్రమైన మరుగు దొడ్డి అంటే హానికరమైన క్రిములకు జన్మస్థలం. మామూలు ఫినాయిల్ ఇవ్వలేని రక్షణను స్యానిఫ్రెష్ మీకు ఇస్తుంది. మీ కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

3. స్యానిఫ్రెష్ చెడువాసనలను నిర్మూలిస్తుంది.

మరుగు దొడ్డిలో చెడువాసనలు ఉంటూంటాయి. ముఖ్యంగా, గాలి సరిగా ప్రసరించని వాటిలో. అందుకే స్యానిఫ్రెష్‌లో శక్తివంతమైన డియోడరెంటు కూడా ఉంది. అది చెడువాసనలను నిర్మూలించి, మంచి వాతావరణాన్ని సృష్టిస్తుంది.

స్యానిఫ్రెష్ వాడకం చాల సులభం!

నిజానికి మీరు చేసేదేమి లేదు. మొదట మరుగు దొడ్డిని ఫ్లష్‌చేసి స్యానిఫ్రెష్‌ను మరుగు దొడ్డి లోపల అంతా విరివిగా చల్లండి. 3-4 గంటలు అలా ఉంచండి. రాత్రి అంతా అయితే మరీ మంచిది. తర్వాత మళ్లీ ఫ్లష్ చేయండి. ఫ్లష్ పనిచేయకపోతే ఒక బకెట్టు నీళ్ళని వదలండి. ఇప్పుడు మీ మరుగు దొడ్డి ఎంత శుభ్రపడిందో మీరే చూడండి!

స్యానిఫ్రెష్ ఎప్పుడు ఎన్నిసార్లు వాడాలి? ఎన్నటికీ వాడుతూండండి—ప్రతి రోజూ!



మీకు అసహ్యమైన పనిని చేసి, మీ మరుగు దొడ్డిని శుభ్రంగా ఉంచుతుంది!

బల్సారా
—సౌఖ్యమైన జీవనానికి ఆధునాతన సాధనాలు

BALSARA బల్సారా అండ్ కంపెని (ప్రై.) లి.

CHAITRA-BLS-85 TEL

మ న లో మా ట

మా పాఠకులకు రచయితలకు ఏజంట్‌లకు, ప్రకటన కర్తలకు అందరికీ మా దసరా శుభాకాంక్షలు.

*   *   *

దీపావళి కథల పోటీకివచ్చిన కథలపై ఉత్తర ప్రత్యుత్తరాలకి అవకాశం లేదని మరోసారి మనవి. గడువు తీరిపోయిన తరువాత అందిన కథలను కూడా వీలువెంబడి మామూలు ప్రచురణకు పరిశీలిస్తాముగాని దీనికి కొంత వ్యవధి అవసరం. ఈలోగా ఉత్తరాలు వ్రాసి ప్రయోజనం లేదని మా రచయితలకు మనవి.

హైదరాబాద్ నోట్‌బుక్ —తిరుమల రామచంద్ర

మారిషస్ ఆంధ్రులు–మండలి

"మారిషస్ తెలుగువారిది ఒకేకులం అది తెలుగు కులం భాష ఇంత గొప్ప సమైక్యం కలిగించే విడరానిబంధమంటే ఎవరికైనా ఆనందాశ్చర్యాలు కలుగుతాయి. మూడుతరాల క్రితం తెలుగుదేశం నుంచి మారిషస్‌కు వెళ్లిన తెలుగువారు తమ భాషను, సంస్కృతిని నేటివరకు కాపాడుకొంటూ రావడం, అందులోను ఫ్రెంచి, ఇంగ్లీషు క్రియోల్, హిందీ, తమిళాల మధ్య తెలుగూ ప్రముఖంగ వుండడం ప్రశంసాపాత్రమైన విషయాలు అన్నారు.' విద్యాశాఖామాత్యులు శ్రీమండలి వెంకటకృష్ణారావు నాతో. ఆయన ఆగస్టు చివరన మారిషస్‌లో జరిగిన ద్వితీయ ప్రపంచ హిందీ మహాసభలకు ప్రతినిధిగా వెళ్లి తిరిగి వచ్చారు. 'మారిషస్‌లో 50 వేలమంది తెలుగు వారున్నారు. వీరిలో చాలమంది తూర్పు గోదావరి జిల్లా యానాంనుండి వెళ్లినవారు. నేను అక్కడున్న నాలుగురోజులలోను 1160 కిలోమీటర్లు తిరిగి 40 గ్రామాలు చూచాను. తెలుగువారిని కలుసుకొన్నాను. నాలుగువేల మైళ్లదూరంలో ఉన్నా, వంద సంవత్సరాలకు పైగా గడచినా, వారు తెలుగు చక్కగా మాట్లాడగలుగుతున్నారు. ఆంధ్ర మహాసభ బాగా పని చేస్తున్నది. దానికి 60 శాఖలున్నాయి. దాదాపు అన్ని శాఖలకు స్వంత భవనాలున్నాయి. 60 తెలుగు పాఠశాలలున్నాయి. 110 మంది తెలుగు ఉపాధ్యాయులున్నారు. వారిలో స్వాతంత్ర్యానంతరం తమ భాషా సంస్కృతుల పట్ల చైతన్యం కలిగింది. గనుక, ఇక అవి లుప్తమైపోయే ప్రమాదంలేదు. వారు తెలుగు పుస్తకాలకోసం తహతహలాడుతున్నారు. వారికి మనం ముఖ్యంగా పంపవలసినవి తెలుగు పుస్తకాలు, పాటలు, హరికథలు మున్నగు వాటి టేపు రికర్డులు, తెలుగు ఫిలిములు' అని శ్రీ మండలి తెలిపారు. "మా తాత ముత్తాతల దేశంనుంచి వచ్చావు నాయనా, మా ఇంటికి రా అంటూ ఒక 80 ఏళ్ల అవ్వ ఆయనను తమ ఇంటికి తీసుకువెళ్లిందట. "మా తెలుగును, తెలుగువారిని ఎత్తనానికి (ఉద్ధరించడంకోసం) వచ్చారు. రావుగారు అని మరికొందరు మహిళలు అన్నారట. 'అక్కడ ప్రధానమైన పంట చెరకు, గంటకు 25 టన్నుల చెరకును క్రష్‌చేసే కర్మాగారం వుంది. ఇది ప్రపంచంలోనే రెండవదట. తెలుగువారికి రాజకీయంగా తగినంత బలంలేదు, ఇప్పుడిప్పుడు కలుగుతున్నది. నేను వెళ్లి తెలుగు ప్రముఖులను ప్రభుత్వ నాయకులతో కలిపాను. నేను తీసుకువెళ్లిన పుస్తకాలను, టేప్ రికార్డులను వారికి భారత హైకమిషనర్ సమక్షంలో బహూకరించాను. వారికి పెళ్లిళ్లు చేయించడానికి, సంస్కృతి గురించి తెలియజేయడానికి పురోహితులుకావాలి. ఒక వేద విద్వాంసుని పంపుతున్నాము' అన్నారు శ్రీ మండలి. అక్కడ జీతాలు, జీవన వ్యయ ప్రమాణము ఎక్కువ. సగటు ఆయుష్షు ప్రమాణం 70 సంవత్సరాలు. ఇతర భాషలు ఎన్నో నేర్చుకుంటూ వారు తమ భాషా సంస్కృతులను నిలబెట్టుకోవాలి. గనుక వారికి మనం సౌజన్యంతో తోడ్పడాలని శ్రీ మండలి కోరారు. ఈ విషయాలనే సెప్టెంబర్ 1వ తేదీన ద్వారకా హోటలులో జరిగిన సన్మానసభలోను తెలిపారు.

ఓ ణం ప ం డు గ :

ప్రాచీన ఇంద్రారాధన మనదేశంలోని వివిధ ప్రాంతాలలో, వివిధ రీతులుగా మిగిలి పోయింది. కేరళలో ఓణం పండుగగా మిగిలింది. ఓణం అంటే శ్రవణ నక్షత్రం. సూర్యుడు సింహరాశిలో శ్రావణ భాద్రపదాలలో ప్రవేశించినప్పుడు శ్రవణ నక్షత్రం వచ్చిననాడు ఈ పండుగ జరుపుతారు. ఇది కేరళీయులకు పెద్ద పండుగ. ముస్లింలు, క్రైస్తవులు కూడా దీనిలో పాల్గొంటారు. జంటనగరాలలోని కేరళీయులు ఓణం పండుగ వైభవంగా సెప్టెంబరు 12న, కేరళ సమాజం ఆధ్వర్యాన రవీంద్రభారతిలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం ప్రేక్షకులను చాల ఆకర్షించింది. చిన్నపిల్లల తిరువతిరకళి దీపనృత్యం, పడవనృత్యం, ఒత్తాన తుళ్లల్ జానపద నృత్యం, లలిత సంగీతం ప్రేక్షకులను ఆనందపరచాయి. ఇండియా స్టేట్ బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ కె. టి. జి. నంబియార్ ముఖ్యఅతిథిగా ఉన్నారు.

తే జో మూ ర్తు లు :

'తెలంగాణాను తీర్చిదిద్దిన పదిమంది పెద్దలు రాజా బహదూర్ వెంకటరామారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, బూర్గుల రామకృష్ణారావు, మందుముల నరసింగరావు, ఆదిరాజు వీరభద్రరావు (వీరందరూ కీర్తిశేషులు), రావినారాయణరెడ్డి, సంగం లక్ష్మీబాయి, ఎల్లాప్రగడ సీతాకుమారి, సుమిత్రాదేవి- జీవిత విశేషాలు చిత్రిస్తూ సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి ఇల్లిందుల సరస్వతీదేవి రచించిన "తేజోమూర్తులు" గ్రంథావిష్కరణ సెప్టెంబరు 10వ తేదీన శ్రీ నూకల నరోత్తమరెడ్డి అధ్యక్షతన సాహిత్య అకాడెమి హాలులో జరిగింది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ, ఇది అర్ధశతాబ్ద తెలంగాణా చరిత్ర అన్నారు. ఈ గ్రంథం ఇప్పటి, రాబోయే తరాలవారికి ప్రయోజనకరమని శ్రీ నరోత్తమరెడ్డి అన్నారు. శ్రీ వేములపల్లి రామానుజరావు స్వాగతం చెబుతూ శ్రీమతి సరస్వతీదేవి నాలుగు దశాబ్దాల సారస్వతసేవను వివరించారు. డాక్టర్ ముగురాల రామిరెడ్డి గ్రంథంలోని విషయాలు వివరించారు. ఈ గ్రంథం ఆంధ్రప్రదేశ్ సమైక్యానికి దోహదకారి కాగలదని శ్రీమతి సరస్వతీదేవి కృతజ్ఞతలలో అన్నారు.

శి ల్ప శి క్ష ణ శా ల :

ప్రాచీన శిల్పరీతులు నశించి పోతాయన్న భయం, నాంపల్లి స్టేషనురోడ్డులోని దేవాదాయ ధర్మాదాయశాఖలోని శిల్పశిక్షణశాలను చూచినమీదట, ఎవరికి ఉన్నా పోతుంది. నిరుడు సెప్టెంబరులో ప్రారంభమయిన దీనికి శ్రీ గణపతిస్థపతి ప్రిన్సిపాలు. దేవాలయ మూలబంధం మొదలు శిఖరాంతం, మండప ప్రాకార నిర్మాణం మొదలయిన ఆ మూలాగ్రంగా ఈ శిక్షణశాలలో నేర్పుతారు. ఇదంతా కాశ్యపశిల్పశాస్త్రానుసారం జరుగుతున్నది. ఆ గ్రంథాన్ని తెలుగులోకి అనువదించాలని శ్రీ గణపతి స్థపతి అభిలాష.

ఉ ప శ్రు తి :

"గాంధీజీ శీలాన్ని శంకిస్తూ లేనిపోని ప్రసంగాలు చేసిన వారంతా ఆయన ప్రేరణతో కవితలు చెప్పామని అంటున్నారేమిటిసార్? ఆ ప్రసంగాలు విన్న నాబోటివారింకా బ్రతికున్నారనైనా సంకోచం అక్కర్లా" అనడిగాడు. ఒక షష్టిపూర్తి దాటిన ఒక పెద్దమనిషి. "అయ్యా ఏనుగుకు పైకి చూపడానికి వేరే దంతాలు, తినడానికి వేరే వుంటాయని హిందీ సామెత ఉందండీ" అన్నాను.

తలకు రంగు వేసుకోవటాన్ని గురించి మీరు తెలుసుకోదలుచుకున్న అన్ని విషయాలకు జవాబుల నివ్వటానికి

గోద్రెజ్ చాలా సంతోషిస్తున్నారు!

తల నెరవటం అగస్మాత్తుగా, అకాలంగా జరగవచ్చు. అది సంభవించినప్పుడు అనేక మంది అనేక విధాల దాన్ని గురించి భావిస్తారు. కొంత మంది చాలా తేలిగ్గా తీసుకొంటారు. కొంత మంది దాన్ని గురించి చాలా తీవ్రంగా ఆలోచిస్తారు. కాని చాలా మంది దాన్ని అలావదిలేస్తారు. నిజంగా ఇది శోచనీయమైన విషయం. ఎందుచేతనంటే తెల్ల జుట్టు నల్లబడే అవకాశముంది. చాలా సులభంగా

ప్ర: తలకు డై చేసుకోవటం ఎప్పుడు ప్రారంభించాలి!

స: మొదటిసారి నెరసిన వెంట్రుకలు కనిపించగానే ప్రారంభించటం మంచిది.

ప్ర: చాలా కాలం హెయిర్ డై వాడినందువల్ల జుట్టు దెబ్బ తింటుందంటారు నిజమేనా?

స: కాదు. అయితే మీరు సరియైన హెయిర్ డై ఎన్నుకోవాలి. గోద్రెజ్ హెయిర్ డైలో ప్రత్యేకమైన పదార్థాలు వాడబడటం చేత అది జుట్టుకు ఒక విధమైన శరీర సౌష్టవాన్ని కల్పిస్తుంది. అంతేకాదు, దానిలో అంతర్నిర్మితమైన కండిషనర్లుండటం చేత మీ జుట్టును మీరు కావలసిన విధంగా ఉంచుకోవటానికి దానికి కాంతి నివ్వటానికి తోడ్పడుతుంది.

ప్ర: దానివల్ల చర్మం మీద ఎటువంటి దుష్ప్రభావమూ ఉండదా?

స: సామాన్యంగా అలాంటి దేదీ ఉండదు. కాని, మొదట్లో ఒక చిన్న పరీక్ష జరుపుకోవటం ఎప్పుడూ మంచిది. ప్రతి మంచి హెయిర్ డైతోను ఇది ఎలా జరపాలో తెలుపుతూ సూచనలు లభిస్తాయి.

ప్ర: శాశ్వతమైన హెయిర్ డై ఎంత శాశ్వతమైంది?

స: డై వేసుకున్న జుట్టు రంగు అనేక వారాల వరకు అలానే ఉంటుంది. కాని, క్రొత్త జుట్టు పెరుగుదల కనిపించగానే, మూడు లేక నాలుగు వారాల తరువాత నెరసిన జుట్టును తిరిగి దిద్దటం అవసరం.

ప్ర: డై యొక్క రంగు బట్టలు మరియు తల గడాలకు పట్టుకుంటుందా?

స: ఏమాత్రం పట్టుకోదు. అనేక యితర హెయిర్ డైల మాదిరి గోద్రెజ్ హెయిర్ డై జుట్టుకు పూత పూయదు, అది జుట్టు ఫలకంలోకి చొచ్చుకుపోయి అక్కడే ఉండిపోతుంది.

ప్ర: జుట్టుకు డై వేసుకొన్న తరువాత నా జుట్టును మామూలు పద్ధతిలో దిద్దుకోవచ్చునా?

స: తప్పకుండా: జుట్టును షాంపూతో రుద్దుకోవచ్చును, తల నూనెలు లేక క్రీములు కూడ వాడవచ్చును.

ప్ర: జుట్టును ఇంటి వద్దనే డై చేసుకోవటానికి వీలుగా ఉంటుందా?

స: నిశ్చయంగా. గోద్రెజ్ హెయిర్ డై వేసుకోవటానికి చాలా సులభం. మీరు డైని జుట్టులోకి స్పాంజి చేయండి. అది సునాయాసంగా సరిసమానంగా జుట్టు వ్రేళ్ళ వరకు వ్యాపిస్తుంది.

CMGS-84-237 TL

వారఫలం

8-10-1976 శుక్రవారం మొదలు

14-10-1976 గురువారం వరకు

మేషం:— ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం:— సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం ఆఖరులో ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులనుకల్సుకొంటారు.

మిధునం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రావలసిన డబ్బు అందగలదు. వారం ఆఖరులో చికాకులు ఏర్పడతాయి. లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యంలభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ప్రయాణాలు ఫలించగలవు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

సింహం :— నూతన వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. సాహిత్యకళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—బంధువులు సహాయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య:— చేజిక్కిన అవకాశాలు కూడా జారి పోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరుకో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. అనుకూలమైన సమాచారం అందుతుంది.

తుల:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో అందోళనకు గురికాగలరు. మీరు శ్రమపడినా, ఫలితం దక్కదు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు చికాకులు ఏర్పడతాయి.


వృశ్చికం: ఇతరుల నిమిత్తం శ్రమకుగురి కాగలరు. వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. వారం ఆఖరులో రావలసిన డబ్బు అందుతుంది. నూతన వ్యవహారాలు లాభించగలవు. స్త్రీలకు—ఆరోగ్యంబాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

ధనుస్సు :— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అనవసరమైన సందేహాలకు గురికాగలరు స్త్రీలకు—విలాసవస్తువులుకొంటారు. పోటీవారితో వాదప్రతివాదాలు తగవు.

మకరం:— మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వారం ఆఖరులో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కుంభం .— వ్యాపారంలో పోటీవారి పోటీతగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. రాజ

3 నెలలప్పుడు పాపకు యిచ్చే ఘన ఆహారం మిగతా జీవితపు స్వరూపాన్ని నిర్ణయిస్తుంది;
కేవలం పాలుయిస్తే చాలదని డాక్టర్ల అభిప్రాయం



డాక్టర్లు సిఫార్సు చేస్తారు

ఫారెక్స్®

సంతులిత ఘన ఆహారం
త్వరగా సంపూర్ణమైన పెరుగుదలకోసం



పాపకు 3 నెలలు వచ్చాయంటే, పెరిగే సమయం మొదలైందన్న మాట. పాప శరీరమూ దానితో బాటే మెదడూ పెరగటం ప్రారంభిస్తాయి. అప్పుడు పాలు మాత్రమే యిస్తే చాలదు, అసలు తల్లి పాల నుంచి మార్చే యీ సమయమే ఎదుగుదల సమయం. సున్నితమైన పాప జీర్ణకోశానికి యింట్లో అందరూ తినే ఆహారాన్ని తిని అరిగించుకునేలాగ చెయ్యాలి. దానికి ఫారెక్స్ యివ్వడం కన్న మించినదిలేదు.

డాక్టర్లు ఫారెక్స్ యివ్వమని సిఫార్సుచేసే కారణం—
పెరిగే పాప అవసరాలకు కావలసినది దీనిలో ప్రత్యేకంగా సంతులితం చేయబడటం. ఫారెక్స్‌లో, ఆరోగ్యమైన రక్తమూ, శక్తినీ యిచ్చే యినుము సరియైన ప్రమాణంలో ఉంది— తల్లి పాల నుంచి మార్చేటప్పుడు యిచ్చే ఏ యితర ఆహారంలోనూ యిది యింత సరియైన పద్ధతిలో సంతులితం చేయబడలేదు. ఫారెక్స్‌లో గల కాల్షియం, విటమిన్ డి2 పాపకు పటిష్టమైన ఎముకలూ, గట్టిపళ్ళూ సమకూరుస్తాయి. సరియైన ప్రమాణంలో గల ప్రొటీన్లు, మెదడునూ, శరీరాన్నీ త్వరిత గతిలో పెరిగేలా చేస్తాయి. పాప అవసరాలకు కావలసిన శక్తి యిస్తుంది. అందుకే తల్లులు మిగతా వాటికన్న ఫారెక్స్‌నే ఎంచుకుని యిస్తున్నారంటే ఆశ్చర్యం ఏమీ లేదు.

ఫారెక్స్, తల్లి పాలనుంచి మార్చే సమయంలోని ఆదర్శ ఆహారం
వివిధ రకాల ఆహారాలతో కలిపినప్పుడు రుచిగా ఉండేది ఒక్క ఫారెక్స్ మాత్రమే. పళ్ళు, కూరగాయలు, పప్పు, మాంసం, గుడ్లు లాంటి అవసరమైన ఆహార పదార్థాలను ఫారెక్స్‌తో కలిపి పాపకు అలవాటు చేయవచ్చును. మీ పాప వీటిని రుచిగా, యింట్లో అందరితో బాటు యిష్టంగా తింటుంది.

ఫారెక్స్ పుస్తకం కోసం, రూ. 2 తగ్గింపు పథకం కోసం రాయండి...
మీపేరు, విలాసం (ఏ భాషలో పుస్తకం కావాలో రాయండి), దానితో బాటు 25 పై. స్టాంపులు, పోస్ట్ బ్యాగ్ 19119, బొంబాయి 400 025కి రాయండి.




యు వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. స్త్రీలకు— వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

వారఫలం

మీనం :— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

— మహేష్



అస్థిరమైన ఆలోచన

ఒకడు నీటికోసం నూతిని త్రవ్వడం ప్రారంభించాడు. శ్రమపడి ముప్ఫయి అడుగులు తవ్వినా నీరు పడే సూచన కానరాలేదు. ఇక లాభం లే దనుకొని ఆ స్థలం మార్చి మరొక చోట త్రవ్వకం ప్రారంభించాడు. అక్కడకూడా మునుపటిలాగే తవ్వినా తడి తగలలేదు. మరి అయిదు అడుగులు తవ్వి చూచాడు. లాభం లేకపోయింది. తర్వాత బాగా ఆలోచించి, ఇతరుల సలహాలు తీసుకుని మరొక చోటు ఎన్నుకొని త్రవ్వసాగాడు. ముప్ఫయి అడుగులకు నీటిజాడ కానరాలేదు. మరి అయిదడుగులు తవ్వాడు. అయినా ప్రయోజనం లేకపోయింది. మరి అయిదడుగులు తవ్వినా ఉపయోగం లేకపోయింది. ఇక విసిగిపోయి నూతిని త్రవ్వే ప్రయత్నం మండే అతడు విరమించుకున్నాడు. అతని శ్రమ అంతా వృథా అయిపోయింది.

అది కొంత మెరకప్రదేశం. లోతుగా త్రవ్వితేనేగాని భూగర్భంలోని జల ప్రవాహాన్ని అందు కోవడం కష్టం. నుయ్యి త్రవ్వేవారు విసుక్కోకుండా మనస్సు మార్చు కోకుండా మొదట త్రవ్వకం ప్రారంభించిన చోటనే మరికొన్ని అడుగులు తవ్వితే నీరు పడి వుండేది. అతడు మొత్తంమీద నూరడుగులకు పయిగా త్రవ్వి ఉన్నాడు. అందులో సగం—ఏభయి అడుగులు ఒకే చోట త్రవ్వి ఉంటే తప్పక నీరు పడి ఉండేది. అస్థిరమైన ఆలోచనవల్ల అతని శ్రమ అంతా వ్యర్థమయిపోయింది.

మత సంప్రదాయంలో కూడా ఇంతే! మొదట్లో ఒక సంప్రదాయాన్ని నమ్మి కొంత యత్నించి, దానివల్ల ఫలం లేదనుకొని మరొక సంప్రదాయాన్ని అనుసరిస్తే ఈ మార్పులవల్ల సాధన వ్యర్థమవుతుందేగాని ప్రయోజనం ఉండదు. మొదట నమ్మినదానినే అనుసరిస్తూ అచంచలమైన మనస్సుతో, స్థిరమైన ఆలోచనతో తొందరపాటు లేకుండా నిష్ఠతో యత్నించాలి. తా ననుకొన్న కాలంలో సంకల్పం నెరవేరకపోతే విసుగు చెందకూడదు. ఇంకా పట్టుదలతో సాధన చెయ్యాలి. ఆలస్యమయినకొద్దీ పట్టుదల అధికం కావాలి. కాని సడలి పోకూడదు. పూర్వం మహామునులవంటి వారే తపస్సిద్ధికోసం వందలకొద్దీ సంవత్సరాలు సాధన చేసినట్లు తెలుస్తున్నది. వారి కుండే ఓరిమిలోనూ, పట్టుదలలోనూ సహస్రాంశమయినా మనకు ఉంటే సంకల్పాన్ని సాధించవచ్చును.

ఫాక్ట్సు డైరీ

ఒలింపిక్స్-వైకింగ్!

మాంట్రియల్‌లో ఒలింపిక్స్ పందాలు జరిగిన శుభ సందర్భంలో ఆ దేశానికి అమెరికా వైకింగ్ పంపడానికయిన ఖర్చుయిందట. ఒలింపిక్స్ ధర్మమా అని అయిన యీ ఖర్చును భర్తీ చేయడానికి ఆ దేశం నలభై సంవత్సరాలు తన ప్రజలనుంచి పన్నులుగా వసూలు చేయాల్సి వుంటుందట. వైనాట్యూయ్ హావ్‌దీ ఒలింపిక్సినిండియా! అయ్యాబాబోయ్!

మామూలుకి రెట్టింపా !?!

ధాన్యాన్ని, తదితర అవసర దినుసులను మోసుకుపోడానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లారీలకు ఓ కిలో మీటరుకు మూప్పయ్యయిదు పైసలిస్తోందట. బయట మామూలుగా లారీకి యితర వ్యాపారులిచ్చే ధర కిలోమీటరుకి పద్దెనిమిది పైసలేనట!

పిల్లల పత్రికలో పిల్లలే ఉపసంపాదకులు!

అమెరికాలో ప్రచురింపబడే "చిల్డ్రన్స్ ఎక్స్‌ప్రెస్" అనే పిల్లల పత్రికలో పది పన్నెండేళ్ల పిల్లలు కూడా సబ్ ఎడిటర్స్‌గా పని చేస్తున్నారట.

రైలుమార్గంలేని మారిషస్ !

మారిషస్ దీవులలో రైలు మార్గమే లేదట. బస్సులు, విమానాలే వున్నాయట. వారిలో రైలంటే ఏవిటో బొత్తిగా తెలీని వాళ్ళు చాలా మందున్నారట!

ప్రభుత్వంలో ఉండాలంటే పేరు మార్చుకోవాలి

అల్బేనియా ప్రభుత్వం "హిట్లరు" వంటి పేర్లున్నవారు తమ ప్రభుత్వంలో వుండరాదని, అటువంటి పేర్లు యింతకు ముందే పెట్టుకున్న వారు తమ దేశంలో వుంటే, వారు వెంటనే తమ తమ పేర్లు మార్చుకోవాలనీ హెచ్చరించిందట! వాట్‌ఫర్! ప్రభుత్వం కెన్ డూ నో రాంగ్!

నాటి మర్యాద-నేటి పరిస్థితి !

ఏ దేశంవారైనా ఇంగ్లండులో స్థిరపడాలని కోరుకుంటే యీ నాడు ఇంగ్లండు అంతగా యిష్టపడటం లేదట! కానీ పాతిక మున్నూరు ఏళ్ళ క్రితం మన దేశంనుంచి ఎవరైనా ఇంగ్లండులో స్థిరపడ్డానికి వెళ్తే ఆ ఇంగ్లండు మేయరు ఎదురెళ్ళి స్వాగతం పలికేవారట! ఆహా! ఆ కాలంలోనైనా వుండుంటిమా!


పురుగులు మీరు
అనుకొన్న దానికంటే
ఎంతో త్వరగా పెరుగుతాయి
ఫినిట్‌ను
మీ ఇంట్లో
నియమంగా చిలికి
మీ ఇంట్లో పురుగులను
సురక్షితంగా,
నిశ్చయంగా హతమార్చండి
FINIT
HOUSEHOLD
insecticide
FOR FLYING—CRAWLING INSECTS
POISON
HP
KEEP OUT OF THE REACH OF CHILDREN
NET CONTENTS 1 LITRE
ఫినిట్ క్రిమిసంహార ప్రణాళిక
ఫినిట్ ఉపయోగించే విధానం
ఎగిరే పురుగులు
ఈగలు, దోమలు, చిమ్మెటలు, మశకములు, కందిరీగల విషయంలో, గదిని మూసివేసి మందు గదరంతా పొగలా నిండిపోయే వరకూ చిలకండి. 15 నిమిషాల తరువాత తలుపులు తెరవండి.
ప్రాకే పురుగులు
బొద్దింకలు, చీమలు, పాలెపురుగులు, నల్లులు, పురుగులు, జెర్రెలు, కొణుజులు, 'సిల్వర్ ఫిష్' పురుగులు విషయంలో—వీలయినంత వరకు పురుగుల మీద నేరుగా చిలకండి. అవి దాగేవి అన్నిచోట్లా, మూలలూ, ముసుగు కాల్వల దగ్గర కూడా బాగా చిలకండి. వారానికి ఒకటి రెండుసార్లు చిలకండి. గుర్తుంచుకోనండి. ఫినిట్ డబ్బా మీద ఇంతకంటే హెచ్చు వివరాలు ఉంటాయి. వాటిని తప్పకుండా చదవండి.
ఈ విషయం కూడా గుర్తుంచుకోవండి: పురుగులు కేవలం మిమ్మల్ని వేధించడమే కాదు జబ్బులను కూడా వ్యాపింపచేస్తాయి! అందువాళ్ళనే ఇంట్లో పురుగులను నాశనం చేయండి. వీటిమీద చిలకండి వాటిని చంపే ఫినిట్.
CMHPF-3-244-Tel
దోమలు ఈగలు, బొద్దింకలు, నల్లులపై
ఫినిట్ చిలకండి
వాటిని నాశనం చేయండి!
సురక్షితంగా నిశ్చయంగా
హతమార్చండి.
HP
హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లి.

కృష్ణ చిత్రాలకు జై

హీరో కృష్ణపట్ల ప్రేక్షకులకు వున్న ప్రేమాభిమానం గాఢమైనదని, మన అగ్రగాయకులు అనుభవించే ఆనందాభిమానాన్ని కృష్ణ కూడా పంచుకోవాలి అన్నది ప్రజాభిప్రాయం అని యీ విలేఖరి తెలుసుకున్నాడు

ఆంధ్రప్రదేశ్‌లో సేకరించిన సమాచారాన్ని బట్టి, కృష్ణకు ప్రత్యేకమైన గౌరవ మర్యాదలు వున్నాయని నిర్ధారణ అయ్యింది

''నాచురల్ స్టార్''గా కృష్ణను అంగీకరిస్తున్నారు, ఆంధ్ర ప్రేక్షకులు ''డాషింగ్ హీరో''గా కృష్ణను ప్రశంసిస్తున్నారు, ప్రజలు ''మనసున్న మనిషి''గా కృష్ణను కొనియాడుతున్నారు, నిజం తెలిసిన మనుషులు

''కృష్ణ చిత్రాలకు జై'' అనే జనం అనేక మంది వున్నారు బి అండ్ సి కేంద్రాలలో కృష్ణ చిత్రాలను, ఎన్టీఆర్ చిత్రాల స్థాయిలో చూస్తున్నారు రాబోయే కృష్ణ చిత్రాలు బావుండాలి అని ఆశించేవారు అధిక సంఖ్యలో వున్నారు

కృష్ణ చిత్రాలు ఎలా వుంటాయి

రాబోయే కృష్ణ చిత్రాలు ఎలా వుంటాయి అని కొందరు యీ రచయితను ప్రశ్నించారు. ''అన్నీ ఆశాజనకంగా వుంటాయి'' అని చెప్పాడు యీ విలేఖరి

''సావాసగాళ్లు, జన్మ జన్మల బంధం, దొంగల దోపిడీ, ఈనాటి బంధము ఏనాటిదో, దేవుడే గెలిచాడు, రాజహంస'' చిత్రాలలో వెరైటీ కృష్ణ కనిపిస్తారు

ప్రతి పాత్రలో ప్రత్యేకత వుందిగనక, ఆ పాత్రలో కృష్ణ తన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు గనక, ఎన్నుకున్న చిత్రాలన్నీ కథాబలం వున్నవిగనక, రాబోయే కృష్ణ చిత్రాలు లాభదాయకంగా, ఆశాజనకంగా వుంటాయి అని చెప్పగలిగాడు, యీ విలేఖరి.

ఈ ఏడు మూడు చిత్రాలు విడుదలవుతాయి. వచ్చేఏడు పాండవ మధ్యముడితో కృష్ణ నటజీవితం శుభ లక్షణంగా ప్రారంభమవుతుంది

పట్నవాసం !

పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్ నిర్మించిన చిత్రాలలో అధికశాతం విజయాన్ని సాధించడానికి కారణం ప్రేక్షకులు ఆశించే అన్ని అంశాలు వారి కథలలో వుండడమే

హీరో కృష్ణకు సమర్థులయిన యిద్దరు తమ్ముళ్లు వున్నారు ఒకరు కథలను, కథాసంవిధానాలను సమకూర్చడంలో సమర్థులయితే, మరొకరు ఆర్గనైజేషన్‌లో అద్వితీయులు (హనుమంతరావు, శేషగిరిరావుగార్లు)

కొత్త సంవత్సరంలో ''పట్నవాసం'' వర్ణ చిత్రాన్ని ప్రారంభించబోతున్నట్టు, కృష్ణ చెప్పారు.

''పట్నవాసం'' చిత్రానికి ''పాడిపంటలు'' యూనిట్ పని చెయ్యగలదని, డాషింగ్ కృష్ణ యీ విలేఖరికి చెప్పాడు మంచిమనిషి కృష్ణకు, మనసున్న మన ప్రేక్షకుల అభిమానం సర్వదా లభిస్తుంది.

అపకారి కాని వ్యక్తికి, ఆపద్బాంధవుని ఆశీర్వాదం ఎప్పుడూ లభిస్తుంది



'సుప్రభాతం'లో వాణిశ్రీ, జయంతి

సినిమా విశేషాలు

విజయనిర్మల వినూత్న చిత్రం

ఉత్తమశ్రేణి దర్శకురాలుగా విజయనిర్మలను రాస్తే, ఎవ్వరికీ అభ్యంతరం వుండదు. ''మీనా, దేవదాసు, కవిత'' చిత్రాలలో విజయనిర్మల ప్రదర్శించిన ప్రతిభను పత్రికలు, ప్రజలు, పరిశ్రమ వాసులు ప్రశంసించారు.

విజయకృష్ణా కంబైన్స్ ఈస్ట్‌మన్‌కలర్‌లో ప్రారంభించిన (విజయనిర్మల దర్శకత్వం) ''దేవుడే గెలిచాడు'' చిత్రం నవంబరులో విడుదలయ్యే విధంగా షెడ్యూల్సు వేసుకున్న నిజాన్ని, చిత్ర నాయకుడు కృష్ణ చెప్పారు.

కొత్తదనంవున్న కథలను, ప్రేక్షకులు మెచ్చే విధంగా తీయగల ప్రజ్ఞ ప్రాభవం విజయనిర్మలకు వుందని మరోసారి నిరూపించగల చిత్రమే ''దేవుడే గెలిచాడు'' ఈ చిత్రంలో కృష్ణ, జగ్గయ్య, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, విజయనిర్మల, రమాప్రభ, మమత, నిర్మల, గుమ్మడి, బాలయ్య, ముఖ్యపాత్రధారులు.

శ్రీ నవచిత్ర ఎంటర్‌ప్రైజస్

దర్శకుడు ఎమ్. మల్లిఖార్జునరావు, నారాయణ శెట్టిగార్లు స్థాపించిన శ్రీ నవచిత్ర ఎంటర్‌ప్రైజెస్ యీ సంవత్సరాంతంలో ఒక సాంఘికాన్ని నిర్మించడానికి నిర్ణయించింది.

తెలుగు చిత్రరంగం చెప్పుకోదగ్గ దర్శక శ్రేష్ఠులలో మల్లిఖార్జునరావు ఒకరు. ఆయన దర్శకత్వంలో విడుదలయిన చిత్రాలు అపజయాన్ని (అంతగా) చవిచూడలేదన్న నిజం, చిత్రాలను జనరంజకంగా రూపొందించిన నిజం అందరికీ తెలుసు. ఆయన చిత్రాలలో అనవసర దృశ్యాలు అగుపించవు. చెప్పదలచినదాన్ని, సూటిగా చెబుతాడాయన. అసందర్భమయిన హాస్యమో, శృంగారమో పెట్టరాయన.

మల్లిఖార్జునరావు హీరో కృష్ణతో డిశంబరు నుంచి ప్రారంభించే వర్ణచిత్రానికి మహారథి కథ రాసి, మాటలు వ్రాస్తారు.

(30 వ పేజీ చూడండి)




'శీలానికి శిక్ష'లో ఒక దృశ్యం



నురుగు అమితం
సువాసన అమోఘం
ధర మాత్రం సరసం
రు.1.00
మాత్రమే
(పన్నులు
అదనం)
Godrej
Turkish Bath
Luxury Soap
టర్కిష్ బాత్
తక్కువ ఖరీదు చేసే,
-ఎక్కువ కాలం మన్నే సబ్బు
గోద్రెజ్
ఉత్పాదన
Interpub/GST/3/76 Tel

ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపే ఈ రోజుల్లో మీ మొటిమలు, పొక్కుల నుంచి నివారణోపాయాన్ని వెతుకుతూనే ఉంటారా...లేక తక్షణం వాటి నుంచి విముక్తి పొందుతారా ?



రక్త దోషాంతక్


మొటిమలు మరియు పొక్కుల మూలకారణాన్ని తొలిగించే అమోఘమైన అంతర చికిత్స

పరిశుద్ధమైన ఆరోగ్యమైన రక్తం నిర్మల మైన, నిష్కళంకమైన ముఖ వర్చస్సు నిస్తుంది. రక్తంలో దోషం మొటిమలు మరియు పొక్కులకు కారణమౌతుంది. రక్తంలో దోషానికి కారణమేమిటి ? విషసంబంధమైన పదార్థాలు, అధికంగా పిత్తము మరియు ప్రాణవాయువు లోపము అన్నీ రక్త దోషానికి దారి తీస్తాయి. రక్త దోషాంతక్‌లో విష సంబంధమైన పదార్థాలను నిర్ధారణగా నిర్మూలించగల నాలుగు మూలికల రసమున్నది. ఇది లివరును ఉత్తేజ పరచి ఊపిరి తిత్తులపై చక్కగా పని చేస్తుంది. కేవలం పరిశుద్ధమైన రక్తము మాత్రమే మీ శరీరములో ప్రవహించేటట్లు చేస్తుంది.

రక్త దోషాంతక్ మీ శరీరములో 3 విధాలుగా పనిచేసి మొటిమలను, పొక్కులను నిర్మూలించి మీ ముఖం కళకళలాడుతూ ఉండేటట్లు చేస్తుంది.

రక్త దోషాంతక్ కేవలం 20 రోజులు వాడి మీ మొటిమలు మరియు పొక్కులపై ఎంత అమోఘంగా పని చేస్తుందో మీరే గమనించండి.

మంచి రుచికరమైనది



"పొక్కులు మరియు మొటిమలు హాయిగా ఆనందంగా ఉండవలసిన నాజీవితాన్ని ఒక పీడకలగా తయారు చేసినాయి" అంటున్నారు ఇంగ్లండులోని బెడ్‌ఫోర్డ్‌షైర్ వనిత శ్రీమతి క్రిన్ పటేల్.





"నేను ఇంచుమించు అన్నీ వాడి చూసాను...లోషన్లు, క్రీములు, సబ్బులు. నేను భారత దేశానికి వచ్చినప్పుడు, ఒకరు రక్త దోషాంతక్ వాడమని సలహా ఇచ్చారు. ఇప్పుడు నా ముఖం చూడండి...క్రిందటి ఆరు మాసాలుగా ఒక్క మొటిమ కూడా లేదు"

రక్త దోషాంతక్

ఆఫాలి ఫార్మస్యూటికల్స్ లి.
అపలి గ్రూప్ ఎంటర్‌ప్రైజ్
199, చర్చ్‌గేట్ రిక్లమేషన్,
బొంబాయి-400 020.

CMAP - 3-244





రోమ్‌లో (మిలాన్) ఎగ్జిబిషన్లో మా కంపెనీ నుంచి వెళ్లిన ఫ్రీ శాంపిల్సుకి గిరాకి బాగా పెరిగిందన్న వార్త నన్ను, కుషన్ కుర్చీలో కూర్చో నివ్వలేదు. ఎదురుగా తిరుమలవారి కేలండరు ముందు నిలబడి మనస్ఫూర్తిగా నమస్కరించేక, జ్ఞాపకమొచ్చింది. ఇరవై మూడవ తారీఖున ఇండియన్ ఫేబ్రిక్స్ (రెడీమేడ్ డ్రస్సులు) ఎగ్జిబిష నుందని.

కేలండర్లో తారీఖుల గళ్ళలో నా కళ్ళు చిక్కుకుపోయినవి. డిజైనరుగా నా పనితనాన్ని చూపించాల్సిందిప్పుడే మరి! ఈసారి ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ట్‌ర్సూ — బొంబాయి ఎక్స్‌ప్రెస్ట్‌ర్సూ అశోకా — అక్బర్ (హోటల్సు) లను విడిగా ఎన్ను కున్నట్లు నీలివార్తలు కూడా అందిపోయినవి.

యధాలాపంగా పండుగల లిస్టులో పరుగులు తీస్తున్నవి కళ్ళు! దేవీ నవరాత్రులు ప్రారంభమా? మరీ వయసు మీరిపోయిందా నాకు? చిన్ననాటి బొమ్మల కొలువుల రోజులు యింత మరుపయి పోయినవా?...

ఒక్క రష్యా తప్ప, అన్ని దేశాలూ విమానంలో చుట్టివస్తూ కూడా దుకాణాల్లో కనిపించిన బొమ్మల్ని. నా పాత బొమ్మల సరసని ఊహించు కోటం మానలేదు నేను. ఎన్ని కొత్త వింత బొమ్మల్ని చూసినా. మా వూరులో మా ఇంటి పాత చెక్కపెట్టెల్లో మట్టికొట్టుకుపోయిన దసరా కొలువు బొమ్మల్ని మర్చిపోలేను.

ఈనాటి నా డిజైన్సులో ఏమాత్రమైనా, ఆకర్షణ వున్నదంటే, అది — నా పాత బొమ్మల ముద్దు ముచ్చట్ల కోసం — నేను నేర్చుకున్న కళ. ఆనాటి నుండి ఈనాటి వరకు అదే జిజ్ఞాసలో పరుగులు తీస్తున్న నా ఊహలు ఈనాటికి ఒక పెద్ద భేదాన్ని సృష్టించేయి.

'అవేమిటి?' ఇదెలా సంభవం?

నాకు తెలీదు — ఈ ప్రశ్నకు — వాళ్ళదగ్గరే జవాబు దొరకదు. ఇక నేనేం చెప్పగలను? దసరా బొమ్మలకి నోరు నొక్కి ముస్తాబు చేసిన నేను. నేడు జీవమున్న అందాల భామలకి వస్త్రాలంకరణ గావించి ప్రదర్శించి న్యూస్టయిల్సు ద్వారా డబ్బు సంపాదించటం నా వృత్తి!

'కరోల్‌బాగ్‌లో తెలుగువారెవరైనా బొమ్మల

"మోడరన్ డాల్స్"

కొలువు పెట్టటం జరుగుతుందేమో! అసలు నేను తెలుగువారమ్మాయినంటే నమ్మరెవరూ! అందుకే తెలుగువారు నాకు చేరికవలేదు.

'ఆ చిన్నప్పుడెంత ప్రశాంత జీవనం! ఆ బంగారుకలల్లో బొమ్మలాటల్లో బరువు బాధ్యత లెరుగని బాల్యంలో ఎంత మాధుర్యం!' సాక్షాత్తు వేణుగోపాలుడ్ని తిట్టి, కొట్టి, కసిరి, నీళ్ళ పోసి, పాలు పోసి వడిలో వేసుకుని జోకొట్టిన ఆనాటి బంగారు బాల్యంలోని, నా ముద్దుల కొడుకు ఇప్పుడేం చేస్తున్నాడో?

'బహుశా పాత చెక్కపెట్టిలో అన్ని బొమ్మ లతోపాటు కలిసిపోయి మందలో ఒక మేకగా, సంవత్సరానికొకసారి వచ్చే ఈ కొలువు దినాలకోసం పడిగాపులు పడుతూ, ఎప్పుడూ తెరుచుకోని చెక్క పెట్టె తలుపువయిపు ఆశగా చూస్తూంటాడను కుంటాను.

"రోమ్" ఎగ్జిబిషన్‌లో దొరికిన ఆర్డర్సు ద్వారా లభించిన ఆనందం ఆవిరయిపోయింది. నిస్సత్తువుగా కుషన్ కుర్చీలోకి చేరుకున్నాను. స్లో బెల్ మోగించి లోపలికొచ్చింది, మీనాక్షి. ఆమె తమిళుల ఆడపడుచు. చప్పున గుర్తుకొచ్చింది. వాళ్ళు కూడా బొమ్మల కొలువులు పెడతారన్న సంగతి.

"మీనా! ఈ సంవత్సరం బొమ్మల కొలువు లోకి కొత్త బొమ్మలు కొన్నావా?" అని ఆత్రంగా అడిగేను.

నా ముందు పెడుతున్న పేపర్లలోంచి చూపు మరల్చి నావయిపు బిత్తరగా చూసింది మీనాక్షి- ఆమె కళ్లనలే చంచలాలు!

"మీ రేమడుగుతున్నారు మేడమ్?" మీనాక్షి ప్రశ్న.

"అవేనోయ్, బొమ్మలు— కొలువులోకి! దసరా వస్తోందికదూ?" నా గొంతులో ఆత్రుత వెలి కొచ్చింది.

"ఓ ఆదా! మమ్మీ గోలేగాని వాటిలో నాకేం ఇంట్రెస్టు లేదు మేడమ్!" అంటూ పదకొండు కాగితాలు నా ముందుకి నెట్టింది.

"హలోస్మి! ఈ పదకొండు కాగితాలు, మోడలమ్మాయిల తాలూకు వివరాలవి. పేషన్సు- స్టయిల్సూ ప్రదర్శించే ముందు, ట్రయల్సు చూడటం నా డ్యూటీ! చిన్ననాటి బొమ్మల కొలువుల జ్ఞాపకాలనుంచి బయటపడటం నా కెంత మాత్రమూ యిష్టం లేదు. కానీ తప్పదు. పదకొండుగురు ఆడపిల్లల్ని పరిశీలించి ఎవరికే స్టయిల్ నప్పుతుందో సెలక్టుచేసి ప్రదర్శననాటికి తయారు చెయ్యటం నాదే పని."

ఒక్కొక్క అమ్మాయి లోపలికొచ్చేరు. అందర్ని గోడలో అమర్చిన సోఫాలో కూర్చోబెట్టి, వరసగా పేర్లడుగుతున్నాను. పెన్నూ, కాగితాలతో తయారుగా కూర్చుంది మీనాక్షి.

స్టయిల్ నంబరు—సెవెన్ జీరో నైన్"

"స్టయిల్ నంబరు డబుల్ తీ నైన్"

"స్టయిల్ నంబరు సిక్సు డబుల్ త్రీ"

అలాగే సాగి ముగిసేక, ఆ నంబర్ల తాలూకు డ్రస్సులు వాళ్లందరితోనూ తొడిగించి తీసుకొచ్చిం దామె. ఒక్కొక్కర్ని విడిగా పరిశీలించకుండా, అందర్ని నా ముందే కూర్చోబెట్టుకున్నాను. ఎంత చూసినా తనివి తీరదు. ఈ అమ్మాయిల్లో ఎవరూ అనాకారులుగాగాని — అనారోగ్యంగా గాని లేరు. పేద వారి పడుచులు గనుక పొట్టకోసం మోడల్ గరల్సయిపోయేరనుకునేందుకు ఆస్కారమే లేదు. అందరూ ధనికుల పిల్లలే పండ్లరసమూ, పాలు తప్పనిసరిగా త్రాగిస్తూంటారు వాళ్ల అమ్మా నాన్నలు. అటువంటి ఇంటి పిల్లలు కాబట్టే ఇంత నేవళంగా వున్నారు. పేద యింటి పిల్లలయితే, యింత ఆరోగ్యంగా వుండటం కల్లోమాట. శరీరంలో ఈ నునుపు, పేద భోజనం తినే పడుచు లకు మచ్చుకైనా వుండదు.

టెలిఫోన్ మోగింది. ఈరోజు కారు పంపటం జరగదంటూ — ఇంటిదగ్గర్నుంచి మంచి వార్త. 'ఎంచక్కా మీనాక్షితోపాటు కరోల్‌బాగ్ చెక్కేసి కాసిన్ని బొమ్మలు కొనుక్కుందా'మన్న వింత కోరిక పుట్టింది.

"మేమ్‌సాబ్ ఆప్‌కా మేసేజ్" — అంటూ కాగితంముక్క నా చేతి కందించేడు చౌకీదారుడు.

విప్పి చదివి— కూర్చున్నచోటే నీరసంగా సో

కృష్ణప్రియ


దేనితోనూ సరిపోల్చలేని ఆ లావణ్యం.
మృదువైన. సుకుమారమైన. సహజ సౌందర్యం.
అవునుమరి! లక్స్ సుప్రీమ్‌తో మీ లావణ్యం తొణికిసలాడుతుంది, మీలో కలిగే అనుభూతి అదే. మనోహరమైన పరిమళం. సమృద్ధిమైన, మెత్తటి నురుగు. మీ చర్మంపై పట్టులాగా మెత్తగా పరుచుకుంటుంది. లక్స్ సుప్రీమ్‌లోని బ్యూటీ క్రీమ్ మీ లావణ్యానికి కోమలత్వాన్ని, మృదుత్వాన్నీ, సహజ సౌందర్యాన్నీ ఇస్తుంది.
LUX
LUX
SUPREME
మీరు తిరిగి ఇంక మరేదీ వాడలేరు

పోయేను. మీనాక్షి వచ్చిందికూడా గమనించలేదు. ఆమె పిల్చింది కూడా విన్పించలేదు. టెలిఫోన్ రింగయినా వళ్లు తెలియలేదు.

మీనాక్షే మాట్లాడుతుంది కాబట్టి, నాకు యోచనాభంగం కలుగలేదు.

"మేడమ్! మీ ఇంటి నుంచి టెలిఫోన్ వొచ్చింది. మీ కారు కాసేపట్లో వస్తుందట!" అన్నది మీనాక్షి.

"కాని ఈ రాత్రి ఎనిమిది గంటలకి ఒక బయ్యరు వేంచేస్తున్నాడుకదా?" అన్నాను విసుగ్గా!

"బయ్యరే! వెరీగుడ్! ఈ రాత్రికి ఇక్కడికి రాకుండానే కాలిఫోర్నియా వెళ్లిపోతాడేమోనని — మీరు చాలా కలవరపడ్డారు కదూ!" మంచిదయింది లెండి! మీనాక్షి ఇంకా చెప్పబోయేదే పాపం. చప్పున లేచి బాత్‌రూమ్‌లో దూరి — మొహం కడుక్కుని వొచ్చేను.

"మేడమ్! మీరు కోపగించుకోనంటే ఒక్క మాట!"కాస్త బెరుగ్గా నన్నుచూస్తూ అన్నదిమీనాక్షి.

శాంతంగా తలెత్తి ఆత్రుత కనబరిచేను.

"మీరు పెరిగేరు కాని మీ మనసు పెరగ లేదండీ! మూడు సంవత్సరాలుగా మీదగ్గర చూస్తున్నాను. మీలో మార్పులేదు. బొమ్మలన్నా— డ్రస్సులన్నా — ఎంత మక్కువ మీకు! మేమూ అంతే — కాని — మీలాకాక్కదు. పెద్దవాళ్ళమయి వాటిని మర్చిపోయేం. మీరో! మీ మనసు ఆనాటి బొమ్మల ముస్తాబుల్ని ఏనాటికి మరచిపోదు. మోడల్ గరల్సు మీద — మీ ప్రయోగాలు చేస్తూనే వున్నారు." అంటూ నామీద అభిమానాన్ని కురిపించింది మీన నేత్రాల్లోంచి. కాని — మీనాక్షి ఒక్కటి చెప్పటం మర్చిపోయింది.

"నా చిన్ననాటి బొమ్మల ముస్తాబుని నేడు వ్యాపారంలో పెట్టి లాభ నష్టాలని తూకం వేస్తున్నానని" నా ఆలోచనలు సావి. కాని నేను డిజైనరుని. నేను వేసే మెజర్‌మెంట్సు తప్పుతాయేమోకాని, ఎక్స్‌పర్ట్సు తాలూకు అంచనాలు (నా డిజైన్లమీద) తప్పటంలేదు.

| వ్యాసరచయిత్రి ఢిల్లీలో డ్రస్ డిజైనరు |

మన సినిమాల్లో తెనుఁగు భాష

|| శ్రీగిరిరాజు పార్వతి

"నేటి సినిమాలు పిల్లలతో చూడలేకున్నాం.

సాహితీ విలువ దిగజారింది.

హిందీ సినిమాల మెలొడీ తెలుగులో లేదు."

— ఇలాంటి భావాలను పెద్దలు పిన్నలు వ్యక్త పరుస్తున్నారు.

యువతరాన్ని అర్థం చేసుకోని పెద్దలు, పొరుగింటి పుల్లకూర రుచియని భ్రమించే పిన్నలు— ఈ భావనలకు కారకులైనా—మరో ముఖ్య కారణాన్ని ఈ వ్యాసంలో మరో చోట వివరించాను.

సంభాషణలకన్నా పాటలలోని పదాలు ఓ స్థాయిలో నిలబడి పండిత పామరుల పెదాలపై పల్లవించడం విశేష విషయం. మధురత్వం మృగ్యమై మజా కలిగించే తాత్కాలికోద్రేక పదాలు మనడం సామాన్య విషయం.

నేడు పాటలలోని సంగీతం పూలమాలలోని దారంలా పదాల నన్నింటిని పట్టివుంచే లయగా మారింది. లయబద్ధంగా కూర్చబడి తామే పాడుకొంటూ పరవశించిపోవడానికి వీలున్నందున పాటలు సంభాషణలకన్నా స్థిరత్వాన్ని పొందుతున్నాయి.

వేదాంతం, నీతి, ప్రణయం విరిసి ప్రేమ గీతం, వికటించి — విరహగీతం, అన్నా చెల్లెళ్ల ఆప్యాయత, తలిదండ్రుల వాత్సల్యం, గురువుల ఆదరణ, స్నేహితుల అభిమానం, పదము పదములో పల్లవించి మనోరంజన మొనరించే పాటలే నలుగురి నోళ్లలో నానుతూ పది కాలాలపాటు నిలవగలుగుతున్నాయి.

ఇలా సంభాషణలలో నిలవగలిగేవి హాస్యాన్ని సృజించినవో, ఓ పాత్ర తరచూ అంటూ ఓ ప్రత్యేకతను ఓ ఒరవడిని చేకూర్చినవో, ఊతపదాలో అయి వుంటాయి.

పత్రికలు రేడియోలలోవలె సినిమాలలో కూడ కృష్ణా గుంటూరు మాండలిక భాష సర్వేసర్వత్రా, యితరాలు నకృత్తుగా వాడబడుతున్నాయి.

సాంఘికంలో వ్యవహారికం, జానపదాలలో శిష్ట వ్యవహారికం, పౌరాణికాలలో గ్రాంధికం ప్రసిద్ధం. పౌరాణికాలలో పద్యాలుండటం కద్దు.

సినిమాలను మరో ధోరణిలో మూడు తరహాలుగా విభజించవచ్చు.

(1) తెలుగులోనే ముందుగా నిర్మింపబడేవి : కవులకు కావలసినంతమేర స్వేచ్ఛ వున్నందున సహజ సంభాషణలు, పాటలు సెలయేరులా జాలువారుతున్నాయి.

(2) మరో భాషా చిత్రాన్ని అనుకరిస్తూ నిర్మింపబడేవి : ఆ తీరుతెన్నుల ననుకరిస్తూ కవులు అదే తరహా సంభాషణలు, అదే ఒరవడి పాటలు రచించవలసి యుండుటచే 'మబ్బులలోని చందమామలా' కృత్రిమత్వంతో సహజత దోబూచులాడుతోంది.

హిందీ సినిమాలకు పెద్ద మార్కెట్టు వున్నందున అవి ఉన్నతంగా వుండవచ్చు. కాని నిన్నటి నవరసాలకు బదులు నేటి నవ (క్రొత్త) రసాలైన సెక్సు, క్రైము, స్టంటులకు థ్రిల్లింగ్ చేర్చి, అందరిని ఆకట్టుకొనేలా సస్పెన్సులో వుంచే యీ తరహా చిత్రాలు నేడు తామరతంపరగా వస్తున్నాయి ఉన్నట్లుండి ఉధృతంగా ఉరవళ్లు త్రొక్కుతూ ప్రవహించి మరు నిమిషంలో మటుమాయమయే మూసీ ప్రవాహాలలాంటివివి.


(3) మరో భాషా చిత్రానికి ధ్వనిని, శబ్దాన్ని మాత్రం చేర్చి నిర్మింపబడేవి (డబ్బింగ్ పిక్చర్స్) : ఆ నటీనటుల పెదవుల కదలికల కనుగుణంగా కవులు వీటి రచన చేయవలసి యున్నందున యివి పూర్తి కృత్రిమమై నందికొండ నాగార్జునసాగరు (లోని) జలపాతంలా తేలిపోతూ (పేలవంగా) దూకుతున్నాయి.

వంటలు — పాజీగారం

కావలసిన వస్తువులు :— పెసరపప్పు — పావుకిలో, పంచదార — పావుకిలో, జీడిపప్పు—10, నాల్గు యాలకులు, కుంకుమపువ్వు — కొంచెం, నెయ్యి — పావుకిలో, కొబ్బరి చెక్క — ఒకటి.

పెసరపప్పును నానబెట్టి, మెత్తగా గట్టిగా రుబ్బాలి. తర్వాత పెసరపప్పుపిండీ, కొబ్బరికోరు, పంచదార కలిపి, పొయ్యిమీద పెట్టి గట్టిగా ముద్దగా అయ్యేవరకు కలుపుతూండాలి. గట్టిపడ్డాక, అప్పుడు వేయించిన జీడిపప్పు, యాలకుపొడి, పాలల్లో రంగరించిన కుంకుమపువ్వు వేసి, కలిపి దింపేయాలి.

తర్వాత, పలచటి బట్టను తడిపి నీళ్ళు పిండేసి, ఆ బట్టను ఒక పీటమీద పరచాలి. దానిమీద ఈ పిండిముద్దని సరిసమానంగా పరచాలి. కావలసిన ఆకారంలో, చాకుతో ముక్కలు కోసుకోవాలి. ఆ తడికి, యీ పిండిముద్ద వేడి ఆరిపోయి, కోసిన బిళ్లలు సులభంగా ఊడివస్తాయి. అప్పుడు ఈ ముక్కలను నేతిలో వేసి, ఎర్రగా, దోరగా వేయించుకోవాలి. ఇవి నేతిలో పొంగి గుల్లలులా వస్తాయి. ఇవి చాలా రుచిగావుండీ, చాలాకాలం నిలవవుంటాయి. —జి. రామలక్ష్మి



ద్వంద్వార్థాలు

1. శృంగారం : శృతిమించని శృంగారంలో సరస సంభాషణలు, 'రవ్వంత రసికత' తొంగిచూసే ప్రణయ పాటలు వుంటున్నాయి. కాని (నేడు ప్రముఖ నటులకుకూడ !) సభ్య సంభాషణలు, మోతాదుమించని పాటలు అరుదై, అశ్లీల పదాలు, ద్వంద్వార్థపు పాటలు అధికమైనాయి. 2. హాస్యం : హాయిగా నవ్వుకొనే మృదుహాస్యమే గాక ఒకింత సెక్సుతో మిళితమైన మోటుహాస్యమూ ఉంటోంది. కవులు తాగుబోతులద్వారా యీ రెండు హాస్యాలను చిలకరిస్తున్నారు. 3. కరుణము : హృదయాన్ని కదిలించే సంభాషణలు, గుండెలు కరిగించే పాటలు రచింపబడుతున్నాయి. కరుణతో స్పందించి, జాలిని సృజించే శక్తి దయనీయ దృశ్యాలకే కాక, ద్రవీభవింపజేసే పదజాలానికీ వుంది.

4. రౌద్రము, 5. వీరము, 6, భయానకము, 7. అద్భుతము. ఒకే కోవకు చెందిన వీటియందు గంభీర పదాలు, నాయకా ప్రతినాయకుల పరస్పర విసుర్లు, నాయకుల స్వీయస్తోత్రాలు పరాకాష్ఠ.

8. భీభత్సము : దృశ్య ధ్వని రూపాలతో చూపబడుతూ, పాడి సంభాషణలు, నీతి బోధనాత్మక పాటలు రచింపబడుతున్నాయి.

9. శాంతము : శాంతి సరోవరంలో విహరించే విహంగంలా – హుందాఅయిన పదాలు నిదానంగా విహరిస్తున్నాయి.

కొన్ని ప్రత్యేకతలు : బరువైన పాత్రలకు మాటలు తూచి తూచి వాడటం, గంభీర సన్నివేశాలలో పసగలిగే పదాలు పకడ్బందీగా వేయడం ఓ ప్రత్యేకత !

ప్రేక్షకులకో వెరైటీ స్పందన కలిగించే సంభాషణలు, పాటలుండటం ఇంకో ప్రత్యేకత !

ఓ చిత్రం విజయవంతమైతే వేలంవెర్రిగా అదే ధోరణిలో నిర్మింపబడటం సాధారణం. వాటిలో భాషా భేదం కనబడకపోవడం ప్రత్యేకం !

నవలల ఆధారంగా ఆకృతి నందే చిత్రాలకు ఆ నవలలోని సంభాషణలే అటుపట్టువడం మరో ప్రత్యేకత !



డాక్టర్ వనిత

గంటి వేంకట రమణి

రైల్లో ఒంటరిగా కూర్చుని ప్రయాణం చేస్తోంది వనిత. ఫస్ట్‌క్లాస్ కంపార్టు మెంటు అది. అందులో అంతవరకూ ఎవరో ఒకరు వుంటూ వచ్చారు. హైదరాబాద్ చేరుకుందికి ఇంకా రెండు పూటలు అంటే యీ సాయంతం పూర్తిగా మర్నాడు ప్రొద్దున్న లేటు కాకుండా వుంటే ఆరుగంటలు లేదా పదిగంటలు పడుతుంది. తల దగ్గర చదివి పడేసిన తెలుగు వార పత్రికలు, మాస పత్రికలు వున్నాయి అవికాక డెన్నీస్ రాబిన్స్. హెరాల్డ్ రాబిన్స్ ఛేజ్ నవలలు వున్నాయి

కొమ్మూరి సాంబశివరావుగారి డిటెక్టివ్‌లు వున్నాయి. ఎన్ని చదివినా గుండెల్లో ఒక విధమైన మంట, తపన తగ్గడంలేదు. ఒంటరితనం పోయే మార్గాన్ని పుస్తకాలతో సంబంధం పెట్టుకుని కొంతవరకూ పరిష్కరించుకోగల్గింది. కానీ యింక సాధ్యంకావడంలేదు.

ఢిల్లీలో గవర్నమెంట్ హాస్పటల్‌లో వనిత చిల్డ్రన్స్ స్పెషలిస్ట్‌గా పన్నెండువందలపైనే సంపాదింస్తోంది. తన యీ బంగారు భవిష్యత్‌కోసం తన జీవితాన్ని పూర్తిగా త్యాగంచేసిన తల్లిని చూడాలి. గత రెండేళ్ళుగా వీలుపడలేదు. ఓసారి లండన్ వెళ్లాల్సి వచ్చింది. లండన్ పేరు తలుచుకోగానే ఆమె మొహంమీద బాధలాంటి ఛాయలు నిమిష కాలం ఏర్పడ్డాయి. ఆమె స్వేదబిందువుల్ని తుడుచుకుంది.

రైలు ఆగింది. కంపార్టుమెంట్‌లో ఎవరో ఎక్కారు. ఆమె స్టేషన్ వచ్చి ఆగినప్పుడు ఆతృతగా అటువైపు చూస్తోంది. భయంగా చూస్తున్న ఆమె చూపులు అంతలోనే నిర్భయంగా మారిపోతున్నాయి. వచ్చినవారు కుటుంబీకులో, లేదా వయసు మళ్లినవాళ్లో అవుతూంటే ఆమె మనసు తేలిపోతోంది. ఆమె రిలీఫ్‌గా ఫీలౌతోంది.

ఈసారి మరో స్టేషన్‌లో ఆగింది. సూట్ కేస్‌తో ఫుల్‌సూట్‌లో వున్న యువకుడు రైల్లో ఎక్కాడు. ఆమె మెదడు పనిచేయడం మానేసింది. తప్పించుకునేందుకు ఉపాయాలు ఆలోచిస్తోంది. రైల్లో జరిగిన అమానుషాల్ని అనేకం కథలు కథలుగా విన్నది. ఒంటరిగా ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణం చేయకూడదు అనుకుంటూనే వుంది. వెధవది ప్రిస్టేజ్‌కోసం చచ్చినట్టు తలవంచింది. అప్పటికీ తను డాక్టర్ హృషికేష్ ముఖర్జీతో అంటూనేవుంది. కానీ అతను పెడచెవిన పెట్టాడు. పైగా హేళనగా నవ్వేసి 'వట్టి పిరికి మనిషివి. ఇట్లా అయితే ఇక దేశం బాగుపడినట్లే !' అన్నాడు అక్కడికేదో తను దేశాన్ని ఉద్ధరించినట్లు.

రైలు కదిలింది.

'నేను మీకు అభ్యంతరం లేకపోతే యీ ప్రదేశంలో కూర్చోనా ?' అతను సభ్యత ఉట్టిపడేట్లు వినసొంపైన ఇంగ్లీషు ఉచ్చారణలో అడిగాడు.

కూర్చోండి !' అంది చిన్నగా నవ్వి. ఆమె నవ్విందికానీ మనసులో ఏడవలేక నవ్వుతున్నాను అనుకుంది. అతన్ని పరిశీలనగా చూసింది. ఫుల్ సూట్‌లో వున్నాడు అతను. చాలా అందంగా వున్నాడు. చూస్తూంటే మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తోంది. వనిత కళ్లు దించుకుంది.

'నాకా పుస్తకాలు చూసేందుకు అనుమతి యిస్తారా ?'

ఆమె మరోసారి నవ్వి 'ఎందుకు యివ్వమా. తీసుకోండి. మీకు తెలుగు వచ్చునో, రాదో కావాలంటే యివికూడా తీసుకోండి. కనీసం బొమ్మలు చూసుకోవచ్చు !' అంది.

అతను యీసారి హాయిగా నవ్వాడు. 'మీరు తెలుగువారా ? భలేవారేనండీ ! నేనింకా ఏ పంజాబీయో, మహారాష్ట్రనో అనుకున్నాను.'

అతని నోట్లోంచి తెలుగు మాటలు రాగానే



సరియైన ప్రారంభం

'మీరుకూడా తెలుగువారన్న మాట', అంది వనిత.

'మీ పేరు'

'వనిత'

'నా పేరు మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ', అతను చెప్పాడు.

వనిత నివ్వెరపోయి చూసింది.

'ఏం అలా చూస్తున్నారు ?' అతను నవ్వి అడిగాడు. నవ్వుతున్నప్పుడు అర అంగుళం లోతుకు పోయే సొట్టలు బుగ్గలమీద పడుతున్నాయి.

వనిత జవాబుగా నవ్వి 'మహాత్మాగాంధీగారు మీకు బంధువులా' అంది.

'బంధువులా ?' మరోసారి నవ్వి 'అనే అనుకోండి కాస్సేపు. మా డాడీ కాంగ్రెసు మనిషి. ఆయనకు దేశ నాయకులంటే చాలా గౌరవం... యిష్టంకూడా... నా పేరు షార్టుఫామ్‌లో 'గాంధీ' అనుకోండి మా తమ్ముడు సుభాష్ తరువాత నెహ్రూ ఆ తరువాత శాస్త్రి చెల్లి ఇందిరా ప్రియదర్శిని, మరో చెల్లి విజయలక్ష్మి' అన్నాడు.

'నేను కొంచెం ఎక్కువగా మాట్లాడుతాను. మీరు యిష్టమైతే వినండి. లేదంటే పుస్తకం మొహం మీద వేసుకోండి నాకు అర్థం అయిపోతుంది. నా ధోరణి మీకు బోర్ కొట్టించిందని'

'చెప్పండి'

'మా అమ్మ పోయింది. లేకపోతే మేము యింకా వుండేవాళ్ళం'

'పాపం'

'ఎవరికి ?'

'మీకే అమ్మ పోయిందన్నారుకదా'

అంత గలగలా మాట్లాడే మనిషే ఒక్కసారి గంభీరంగా మారిపోయాడు. అతని మొహంలో విషాదచ్ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

వనిత ఎటో చూస్తూండిపోయింది. రెండు నిమిషాలు తరువాత 'మీరు ఎంతదాకా వెళ్లాలి ?' అని అడిగింది.

'హైద్రాబాద్', అతను జవాబు చెప్పాడు.

వనిత అప్పటివరకూ అతని సంభాషణలో భవిష్యత్ ఆలోచించలేదు. రాత్రి కూడా తనతో ప్రయాణం చేస్తాడనే మాట వినగానే తిరిగి అంధకారంలోకి త్రోసేసినట్లు ఫీల్ అయింది.

అతను వనిత వైపు చూశాడు. మరీ సన్నమూ కాకుండా మితిమీరిన లావూ కాకుండా అందంగా బొమ్మలా బాపూ గీసిన రేఖా చిత్రంలా వుంది. తీర్చిదిద్దినట్లు ఆలిచిప్పలంత కళ్ళు కొనతేరిన ముక్కూ గాలికి మొహంమీద పడుతున్న ముంగురులు సీటుమీద ముడుచుకుని కూర్చున్న వనిత వాలుజడ మోకాళ్ళమీంచి బెంచీ క్రిందికి వ్రేలాడుతూ నల్లగా మిస మిస లాడే త్రాచులా కనిపిస్తోంది. మగవాడే అయినా అతనికి ఆ క్షణంలో ఆ జడమీద మమకారం లాంటిదేదో కలిగింది. చివరలు వదిలేయడంవల్ల గుర్రానికి వ్రేలాడే కుచ్చులాకమాదిరి కనిపిస్తోంది. ఒక్కసారి గుప్పిళ్ళల్లోకి తీసుకుంటే అనిపించింది. అతను ఎన్నోసార్లు అనుకున్నాడు 'ఛ! దిష్టి తగులుతుందేమో', అని కానీ చూపులు మాత్రం మరల్చుకోలేకపోయాడు.

ఆమె ఆలోచనలు భయంకరంగా వున్నాయి. అతని ఆలోచనలు ఆమె చుట్టూ అల్లుకుని ఆ జడని అందుకుంటే బాగుండును అనిపించేట్లు చేస్తున్నాయి.

చాలాసేపటికి అతను దృష్టి మరల్చుకోగల్గాడు.

ఏదో ఒకటి మాట్లాడాలి. ఈ ప్రయాణం అంతా సవ్యంగా జరిగిపోతే అంతేచాలు అనుకుంటూ వనిత అతన్ని అడిగింది. 'మీరు ఏం చేస్తుంటారు?'

అతను ఆమెవైపు, ఓసారి చూసి సీటుమీద వున్న వస్తువులన్నీ ఓ మూల పెట్టి తలగడ సీటుమీద వేసి వెల్లకిలా పడుకుని నెమ్మదిగా జవాబు యిచ్చాడు. 'పనేమీ లేదండీ ! మనసుపుట్టినప్పుడు వూళ్ళు తిరుగుతాను. తిరిగి తిరిగి అలసిపోయి యింటికి వచ్చినప్పుడు చూసివచ్చిన ప్రదేశాలన్నీ ఏర్చి పేర్చి కథలల్లి పత్రికలకి పంపుతాను.'

'దయతలచి వేసుకుంటారా ? అదృష్టమే

ప్రణుతి

బాపూ!

అక్టోబరు రెండవ తేదీ
నీవు జన్మించిన దినాన
మానవత్వమే జన్మించింది
దానవత్వం పిరికిగా పరుగులెత్తింది.
నీవు—
పెంచుకున్న ఆదర్శాలను
పంచుకున్న ఆత్మీయతలను
కలలు కన్న కమనీయ రాజ్యాన్ని
అందుకున్న ఔన్నత్య శిఖరాలను
స్వార్థ రాహిత్యాన్నీ, త్యాగ సాహిత్యాన్ని
సత్యాహింసల్నీ, సమతా మమతల్ని
సేవా నిరతిని, ధార్మిక ప్రగతిని
మనిషి మనీషని, శత్రుడు మిత్రుడనే
నీ వృత్తి ప్రవృత్తుల వివరిస్తే
ఈ తరంవాడు సందేహపడితే
వాడికి నివృత్తి యేమిటి?
ఇంకో తరంవాడు అబద్ధం! అన్నా అంటే
వాడికి నిష్కృతి యేమిటి?
అమృతం నీవిస్తే అనృతంలో మేం నిండాం
సురాజ్యం నీవిస్తే ఇష్టారాజ్యం మేం పొందాం
మెతుకుకోసం బతికే సగటు మనుషులం
నీ మాన్యతలేని సామాన్య సోదరులం
అయినా అందుకో మా జేజేలు మాత్రం
నీయందలాలు యెక్కలేని మా జేజేలనందుకో!

—"సుచంద్ర"

తిరిగివచ్చిన ప్రదేశాల తాలూకు ఖరీదు గిట్టుబాటు అవుతుంది. లేదా ... జాలీ ట్రిప్ అనుకుని గడిపేస్తాను.'

'అంటే మీరు రైటరా?' ఆశ్చర్యంతో కళ్లు వెడల్పయాయి వనితకి.

'ఆఁ ఏదో చిన్నవాడిని.' అతను సర్దుకుని పడుకున్నాడు.

డాక్టర్ వనిత

రైలు సాగిపోతూనేవుంది. ఎవరూ ఎక్కలేదు ఆగినచోట. గుండె లయతప్పి అతివేగంగా కొట్టుకుంటోంది. చల్లనిగాలి వీస్తోంది. కిటికీలు మూసేస్తే బాగుండును అనుకున్నా భయంవల్ల అలా చేయలేకపోతోంది. సంధ్య చీకట్లు అలుముకున్నాయి. కంపార్టుమెంట్‌లో లైట్లు వెలిగాయి. అతను ఆదమరిచి నిద్రపోయాడు.

ఆమె దృష్టి అతని సూట్‌కేస్‌మీద పడింది. డాక్టర్ ఎమ్. కె. గాంధీ, రీడర్...

ఆమె అతనివైపు చూసింది. ఇరవై ఎనిమిదికీ ముప్పై రెండుకీ మధ్య వుంటుంది అతని వయసు. చూడగానే చాలా పొడవు అనిపించేట్లుంది అతని విగ్రహం. నిద్ర ముంచుకువస్తోంది. ఆమె యిక ఎంతోసేపు నిద్రాదేవిని దూరంగా తోలలేకపోయింది. కళ్ళు మూతలుపడి ఆవులింతలు వస్తున్నాయి. నిద్ర పోకూడదని గట్టి ప్రయత్నం చేస్తూనే గాఢంగా నిద్రపోయింది.

తెల్లవారింది. ఆమె ముందు లేస్తూనే తన వైపు తాను తేరపారి చూసుకుంది. పక్కకి తిరిగి చూసింది. అతను... అతను లేదు... వనిత ఖంగారుగా బెర్తుపైన చూసింది. అతను అక్కడకూడా లేడు. కనీసం అతని సామాను లేదు. లేట్రైంది కాబోలు తెల్లవారినా రైలు కాజీపేటలోనే వుంది. అతనికోసం కళ్ళు చుట్టూ గాలించాయి. ఎక్కడ దిగిపోయాడో? హైద్రాబాద్ వస్తానని మధ్యలో ఏ స్టేషన్‌లో ఆగిపోయాడో? కర్టెసీకోసమైనా తనతో చెప్పలేదు. ఎంత మంచివాడు? ఎంత చక్కగా మాట్లాడాడు. కమ్మటి కల కరిగిపోయినట్లు, తీయని జ్ఞాపకం చెరిగిపోయినట్లూ మెరుపు మెరిసి మాయమైపోయినట్లూ అతను... అతనేమిటి కొన్ని గంటల వ్యవధిలో తన మనసునే గాయం చేసి వెళ్లిపోయాడు. వనిత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

మళ్లీ మళ్లీ చూడాలనిపించే అతని రూపు భగవంతుడిలా మాయమైపోయింది. భగవంతుడు అదృశ్యంగా సాక్షాత్కారం చేస్తాడనీ, ఆయన నవమన్మధుడి ఆకారంలో వుంటాడనీ ఏమేమో అనుకుంటారే భక్తులు. ఆ భగవంతుడే రైలు ప్రయాణం చేయాలనిపించి యిలా ప్రత్యక్షమై అలా కనుమరుగైపోయాడేమో.

వనితకి అంతవరకూ వున్న ఉత్సాహం చప్పగా చల్లారిపోయింది. కళ్లు మూసుకుంది. అతనుగానీ మనోనేత్రానికి కనిపిస్తాడేమోనని. కానీ ఆమెకి ఒక్కసారికూడా అతని మొహం కనిపించడంలేదు. ఏదైతే అపురూపంగా భద్రపరుచుకోవాలనుకుంటామో బహుశా అది సుదూరమైపోతుంది.

రైలు కదిలింది. వనిత రైలుకంటె ఎక్కువ భారాన్ని మోయసాగింది. ఆమె పుస్తకాలు సర్దుకుని పెట్టెలోకి బట్టలన్నీ మడతలుపెట్టి పేర్చసాగింది. కొంచెం దూరంగా తెల్లని కాగితం మడతపెట్టి కనిపించింది. వనిత దాన్ని అందుకుని విప్పి చూసింది.

డియర్ వనితా,

క్షమించండి యిలా సంబోధిస్తున్నందుకు. నేను అనుకోకుండా ఇక్కడ బల్హార్షాలో దిగిపోతున్నాను. లేపి చెబుదామనుకుంటే మీరు చాలా గాఢనిద్రలో వున్నారు. నేను మిమ్మల్ని తట్టి లేపడాన్ని మీరు అపార్థం చేసుకోవచ్చు. నేను జమ్మూ యూనివర్శిటీలో రీడర్‌ని. మీకు దగ్గరవాడినే. మీరు నన్ను కలుసుకోవాలని ఎప్పుడైనా అనుకుంటే తప్పకుండా ఓ ఉత్తరం వ్రాయండి. స్వాగతం పలికేందుకు ఎప్పుడూ సిద్ధంగా వుంటాను. 'మీకు దగ్గరవాడిని' అని ఎందుకు రాశానంటే పుస్తకంలో వొకచోట డాక్టర్ వనిత ఢిల్లీ అని రాసి వుంది. ఢిల్లీకీ, జమ్మూకీ మధ్య కాశ్మీర్ ఎక్స్‌ప్రెస్ రాయబారం వుంది. అందుకే ఆవిధంగా వ్రాశాను.

నేను భోపాల్‌లో రెండురోజుల క్రితం ఆగిపోవలసివచ్చింది. బహుశా యిలాంటి అపురూపమైన స్నేహాన్ని కల్పించేందుకే దేవుడలా నాకు పని పెట్టాడేమో. ఇప్పుడు చాలా అర్జంట్ పనిమీద దిగిపోతున్నాను. మళ్లీ ఎప్పుడో? ఎక్కడో?

మీ స్నేహితుడు,
అవధానం ఎమ్. కె. 'గాంధి'


వనిత ఆ వుత్తరం నిలబడే నాలుగైదుసార్లు చదివింది. పుస్తకాలు కేన్ బుట్టలో పెట్టి పెట్టె సర్ది మరో రెండుసార్లు చదివింది. సీటుమీద కూర్చుని తిరిగి చదవడం ప్రారంభించింది. ఆ విధంగా నాంపల్లి వచ్చేవరకూ పూర్తిగా ఆ వుత్తరం వనిత చేతిలో జపమాల అయిపోయింది.

వనిత స్టేషన్‌లో దిగి వుత్తరాన్ని చాలా జాగ్రత్తగా జాకెట్‌లో పెట్టుకుంది. కూలీచేత సామాను రిక్షాలో పెట్టించుకుని 'యిసామియా బజార్‌వైపు పోనియ్!' అంది.

రిక్షా దూసుకుపోతోంది. యింటికి చేరుకునే సరికి పదిగంటలైంది.

మహలు వంటి యిల్లు అది. వనిత మాతామహుడు కట్టించినది. వీధిలో రిక్షా ఆగిన శబ్దం విని పిల్లా పాపా అందరూ బయటికి వచ్చేశారు.

వనిత కళ్ళు అందర్నీ దాటి తల్లివైపు వెళ్లాయి. ఆమె చేతిలో వున్న గరిటని పెట్టేందుకు



మేం ముగ్గురం

మేం యిద్దరం–మాతోబాటే సముద్రం...
మా మధ్య ఊగిసలాడే అనుభూతి మాత్రం ఒక్కటే.
అతని ఆలోచనలు సముద్రపు లోతుల్ని తలపిస్తే...
అతని షర్ట్ ఆకాశపు నీలిమను ప్రతిబింబిస్తోంది...
కెరటాలు మెల్లగా తీరాన్ని తాకుతుంటే నాకూ
అనిపిస్తోంది నాబట్టలు ప్రకృతితో సరితూగాలని!



MAFATLAL GROUP

వాళ్లు వేసుకున్న బట్టలు–వేరేచెప్పాలా? మఫత్‌లాల్!

మఫత్‌లాల్ శ్రేణిలో

సూటింగ్స్ • షర్టింగ్స్ • చీరలు
• డ్రెస్ మెటీరియల్స్ • షర్ట్స్

everest/463/MS-tl

సినిమా

(19వ పేజీ తరువాయి)

కృష్ణ పాత్రలో ప్రత్యేకత

విజయ...సురేష్ పిక్చర్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''సావాసగాళ్లు'' చిత్రం మొదటి షెడ్యూలు పదిరోజులు జరిగింది. (సెప్టెంబరు మూడు నుంచి)

హీరో పాత్రధారి గెటప్‌లో ప్రత్యేకత వున్నట్టే, పాత్రలో వైవిధ్యం వుందని నిర్మాత రామానాయుడు చెప్పారు.

అక్రమ సంపాదనవల్ల వాటిల్లే కష్టనష్టాలు, సక్రమ జీవనంవల్ల కలిగే సుఖ లాభాలు యీ చిత్రంలోని కథావస్తువు, అన్నారు దర్శకుడు బోయిన సుబ్బారావు.

''సావాసగాళ్లు'' చిత్రంలో కృష్ణతోబాటు జయచిత్ర, గిరిబాబు, గుమ్మడి, సత్యనారాయణ, రమాప్రభ, ప్రభ ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు.

''సోగ్గాడు'' కథారచయిత, మాటల రచయిత శిల్ప రచయిత, గీతాల రచయిత ''సావాసగాళ్లు'' చిత్రాన్ని కూడా హిట్‌చేసే బాధ్యతను స్వీకరించారు.

''సావాసగాళ్లు'' చిత్రాన్ని కొత్త దర్శకుడు బోయిన ఎలా రూపొందిస్తున్నాడో చూద్దామని సెట్‌కు ఎందరో వచ్చారు. వచ్చినవారందరినీ ఆశ్చర్యచకితుల్ని చేశాడా దర్శకుడు. [రామానాయుడు గారికి అంత నమ్మకం వుండబట్టే, బోయినకు పెద్ద బరువునే అప్పచెప్పారనిపించింది.]

సురేష్ అధినేతకు పేరు తేగల గట్టితనం బోయినకు వుంది.

నే నొక ప్రేమ పిపాసిని ...

అనేడి ఆత్రేయ రాసిన గీతాన్ని, మహాదేవన్ సారథ్యంలో బాలు పాడడంతో ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారి ''రాజహంస' వర్ణచిత్ర కార్యక్రమం ప్రారంభమైంది. (సెప్టెంబరు మూడున)

కృష్ణ, శారద దంపతులుగా నటిస్తున్న ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారి వర్ణ చిత్రానికి ''వసూళ్ల'' బాపయ్య దర్శకుడు. ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ రచన్ను, భాస్కరరావు ఛాయను, రామలింగం శిల్పాన్ని, మస్తాన్‌రావు సహ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు.

అక్టోబరు నుంచి షూటింగు ఆరంభమయ్యే పై చిత్రంలో ప్రధాన జంటతో బాటు గుమ్మడి, శ్రీధర్, కాంచన, ప్రభాకరరెడ్డి, నాగేష్, గిరిబాబు ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు.

'తాళికట్టే చూడు'లో జయచిత్ర



ఈ వర్ణచిత్రాన్ని నన్నపనేని సుధాకర్, సుబ్బానాయుడు నిర్మిస్తున్నారు.

శేఖర్‌కు ప్రమోషన్

అంజలీ పిక్చర్స్‌కు బాగా కావలసిన వ్యక్తుల్లో శేఖర్ ఒకరు. ఆ సంస్థ నిర్మించే చిత్రాలకు సహకార దర్శకుడుగా, నిర్మాణ నిర్వాహకుడుగా వుండడమేగాక అంజలీదేవి ... ఆదినారాయణరావు గార్ల కన్న కుమారుడు అనుభవించే అనురాగ ఆప్యాయతలను అందుకునే అదృష్టవంతుడు గావడం గమనార్హం.

శేఖర్ సమర్థుడని అందరికీ తెలుసు, కొంద రాయన్ను డైరెక్ట్ చేసిపెట్టండి అని గతఏడు అడిగారు కూడా. ఆయన అప్పట్లో వద్దనడానికి కారణం కూడా వుంది. పరిచయం అయ్యేది, ప్రథమంగా చేసేది పాపులర్ సంస్థ అయ్యుండాలి అని శేఖర్ కోరడంలో పూర్తి న్యాయం వుంది.

మారుతీ ప్రొడక్షన్స్ నిర్మించిన భారీ వర్ణ చిత్రం ''రాజా'' కు శేఖర్ సహకార దర్శకుడుగా పని చేశారు. ఆ చిత్ర నిర్మాత ఎ. ఎల్. కుమార్ గారికి శేఖర్ సమర్థత మీద నమ్మకం కుదిరింది. అదీగాక ''రాజా'' చిత్ర దర్శకుడు రాఘవేంద్రరావు గారు బిజీ అవడంవల్ల, మారుతీ ప్రొడక్షన్స్ అధినేత శేఖర్‌కు ప్రమోషన్ యిచ్చారు.

శేఖర్ దర్శకత్వం నిర్వహించనున్న మారుతీ ప్రొడక్షన్స్ వారి తృతీయ చిత్రంలో అగ్రనటి ముఖ్య నటిగ వుండగలదని, డిశంబరు నుంచి షూటింగు వుంటుందని తెలిసింది.

ఒకటిన్నర దశాబ్దాల అనుభవం, ప్రముఖ దర్శకుల శిష్యరికం శేఖర్‌కు ఆశీర్వాదంగా వుండి, మారుతీ అధినేత తలపెట్టిన శుభకార్యాన్ని నిర్విఘ్నంగా, నిరాఘాటంగా జరిపిస్తుంది. శేఖర్ విల్ ఫేర్ వెల్ యాజె డైరెక్టర్.

డాక్టర్ వనిత

తిరిగి లోపలికి వెళ్లిపోయింది. పిల్లల్నీ పెద్దల్నీ తప్పించుకుని అందరూ వేసే ప్రశ్నలకి సమాధానాలు యిస్తూ లోపలికి వెళ్ళగల్గింది.

వనిత మేనమామ భార్య కాఫీకప్పుతో నిల్చుని 'ఒంట్లో బాగుందా వనితా!' అని అడిగింది.

ఆ వెనుక గోకుల్ నిలుచుని 'అదేం అడగడం అమ్మా డాక్టర్లకి జబ్బులేం రావు' అందులో ఆవిడ 'చిల్డ్రన్స్ స్పెషలిస్ట్' అన్నాడు.

తల్లి శ్రీదేవి నవ్వి 'చాలా బాగుంది డాక్టరన్నావు బాగుంది. చిల్డ్రన్స్ స్పెషలిస్టైతే ఆవిడకి దివ్యంగా వుండడం ఏమిటోయ్' అంది.

'అదా... ఆవిడ యింట్లో అందరికీ చిన్నపిల్లే కదమ్మా' అన్నాడు గోకుల్. గోకుల్ యింజనీరింగ్ పాసై అమెరికా వెళ్లి అక్కడ అన్న దగ్గర కొంత కాలం వున్నాడు. తాతగారు కేబుల్‌మీద కేబుల్ పంపడంతో వున్నదేదో మూట గట్టుకుని రెండు మూడు వారాల క్రితం వచ్చాడు.

'నువ్విక్కడ వున్నట్లు నాకు తెలియనే తెలియదు. ఒక వుత్తరం రాస్తే తప్పేం వుంది బావా' అంది నిష్ఠూరంగా.

గోకుల్ నవ్వేశాడు. 'రాద్దామనే అనుకున్నాను. అదేం ఖర్మో వచ్చినప్పటినుంచి యింట్లో కుళాయిల దగ్గరనుంచి కారు వరకూ రిపేర్‌లో వున్నాయి. టైము సరిపోలేదు. లేకపోతే రాయనా'.

'అవునవును. నువ్వు అమెరికా నుంచి రాసిన వుత్తరాలు చదవీ చదవీ అలసిపోయాను. డాక్టర్లు అతిగా చదవద్దూ కళ్ళు పాడైపోతాయని కూడా అన్నారు. నీ వుత్తరాలు పెట్టుకునేందుకు స్థలం లేక నేను మరో ట్రంక్ కొనుక్కోవలసివచ్చింది'.

'ఓహో...' గోకుల్ చిన్నగా నవ్వి 'ఎక్స్క్యూజ్ మీ నాకు తోచలేదు. ఈసారి తప్పక రాస్తాను' అన్నాడు.

అందరి పలకరింపులూ అయ్యాక వచ్చింది వనిత తల్లి యామిని. 'బాగున్నావామ్మా' అంది ప్రేమగా చూస్తూ.

'నేను బాగానే వున్నానమ్మా — నువ్వెలా వున్నావు? చాలా చిక్కిపోయావు' అంది తల్లి దగ్గరకి వెళ్లి ఆమె భుజంమీద చేయివేసి.

యామిని నిట్టూర్చింది. గదిలో మంచంమీద వనిత తాతగారు వేణుగోపాలంగారు దగ్గుతూ మాటలు పెగలకపోవడంవల్ల గిలగిల్లాడుతూన్న శబ్దం వినిపించింది.

యామిని కూతుర్ని కొద్దిగా దూరం జరిపి 'చూడమ్మా నాన్న నిన్ను పిలుస్తున్నారు. ఈ మనవరాలు ఆఫీసరయ్యాక ఆయన చూడలేనేమో అని హైరాన పడి నీకోసమే బ్రతుకుతున్నారు ముందు నువ్వటు వెళ్ళు' అంది.

వనిత తాతగారి గదిలోకి వెళ్లి ఆయన మంచం మీద కూర్చుంది. ఆ తాతగారి కళ్ళు యీ మనవరాల్ని చూసేసరికి ముత్యపు చిప్పలు అయ్యాయి. కనుకొలుకుల్లో రెండు ముత్యాలు కూడా జారి పడ్డాయి. మనవరాల్ని ప్రేమగా దగ్గరకి తీసుకుని; 'మొత్తానికి సాధించావు. ఏదీ నీ చెప్పు. నీ చెప్పు విసిరేసి మీ నాయనకి బుద్ధి చెప్పు' అన్నారు.

వనిత నిర్వేదావస్థలో వుండిపోయింది.

'నువ్వు లండన్ ఎప్పుడు వెడతావమ్మా'.

'కొద్ది రోజుల్లో తాతగారూ'

'మీ నాన్న కలుస్తాడా'

'కలిశారు. రెండేళ్ళ క్రితం వెళ్లినప్పుడు కలిశారు. కానీ ఆయనకి నేను గుర్తుండనుకదా!'

ఆ తరువాత ఆయన మాట్లాడలేదు, కాస్సేపు ఆయన దగ్గర కూర్చుని వచ్చేసింది వనిత.

[ఇంకా ఉంది]

డిటెక్టివ్ రెడ్‌గా M.G.R. నటించిన

అట్లూరి హనుమంతరావు సమర్పించు హరిప్రసాద్ కంబైన్స్

ప్రేమా-ధర్మమా

ఈస్ట్‌మన్ కలర్





ANNAPURNA

అన్నపూర్ణ విడుదల

సినిమా



'మహాత్ముడు'లో నాగేశ్వరరావు

అక్కినేని చిత్రం ఎప్పుడు

అంజలీ పిక్చర్స్ నిర్మించిన దాదాపు అన్ని చిత్రాలలో అక్కినేనిగారే నాయకత్వం నిర్వహించారు. ఆ సంస్థలో ఆయన్ను తప్ప మరొకరిని పెట్టే వుద్దేశ్యం శివపార్వతులకు లేదని తెలిసింది.

ఎప్పుడు అక్కినేనిగారి చిత్రం అని అంజలీ పిక్చర్స్ అధినేతల్ని అడిగాము.

"వచ్చే సంవత్సరం" మంచి కథ కోసం అన్వేషిస్తున్నాం; అన్నారు అంజలీదేవి... ఆదినారాయణ గార్లు.

ప్రేమా ? ధర్మమా ?

హరిప్రసాద్ కంబైన్స్ డబ్ చేసిన కాస్ట్లీ వర్ణచిత్రం "ప్రేమా...ధర్మమా" యిప్పుడొస్తున్న తెలుగు చిత్రాలకు పోటీగా నిలబడి నెగ్గగల బాక్సాఫీస్ అంశాలను గొనియున్నది.

"ప్రేమా ... ధర్మమా" చిత్రంలో "మాస్ హీరో" ఎమ్జీఆర్ అన్నీ చేశారు, ఫైట్ చేశారు. అందమైన అమ్మాయితో సరసం ఆడారు. డ్యాన్సు చేశారు. పోలీసు అధికారిగా హుందాతనాన్ని ప్రదర్శించారు. అణకువ వున్న కుమారుడుగా చక్కటి నటన్ను ప్రదర్శించారు.

"ప్రేమా ... ధర్మమా" వర్ణచిత్రంలో ఆట పాటలు కన్నుల విందు చేస్తాయి. ప్రతిపాట హిట్ అవుతుంది. అవుట్‌డోర్ దృశ్యాలు మరీ మరీ అందంగా వున్నాయి. టెండర్ గరల్ రాధా సలూజ యువతరాన్ని ఆకర్షిస్తుంది. అట్లూరి హనుమంత రావుగారు సమర్పించు "ప్రేమా...ధర్మమా" చిత్రం అన్నపూర్ణ ద్వారా విడుదలవుతుంది.

మహేష్ ఎంటర్‌ప్రైజెస్

అనేడి చిత్ర నిర్మాణ సంస్థ నెలకొల్పినట్లు, హేమాంబరధరరావు దర్శకత్వంలో చిత్రం ప్రారంభించ బోతున్నట్లు పాఠకులకు తెలిపాము. (నిర్మాత పేరు : మహేంద్ర)

పెళ్లంటే 'నూరేళ్లపంట' అని, పరస్పరాను రాగబద్ధులై వర్ధిల్లే దాంపత్యాన్నే ఆదర్శకుటుంబం అని పెద్దలనే మాటలు మనందరికీ తెలుసు.

పెళ్లి చేసుకున్న తరువాత, భార్యాభర్తల అనుబంధాన్ని తిరస్కరించే ధైర్యం భార్యకో, భర్తకో రాకుండా వుండాలంటే ప్రేమించి పెళ్లి చేసుకోవడం సమంజసమని చెప్పేకథను ఆదుర్తి నరసింహమూర్తి రాశారు. ఆ కథ నిర్మాత మహేకు నచ్చింది.

"ప్రేమించి పెళ్లిచేసుకో" చిత్రం షూటింగ్సు సెప్టెంబరు 15 నుంచి, ఏ. వి. ఎమ్.లో పది రోజులు జరిగింది. మురళీమోహన్, జయచిత్ర, సత్యనారాయణ, రమాప్రభ, ప్రభాకరరెడ్డి ప్రధాన పాత్రలను పోషిస్తున్న యీ విమాత్న చిత్రానికి కె. హేమాంబరధరరావు దర్శకుడు.



'దేవుడు చేసిన బొమ్మలు'లో
సాక్షి రంగారావు, కొత్త నటుడు కబీరుదాసు

శ్రీ బాలాజీ సినీ ఎంటర్‌ప్రైజెస్

చెన్నపురిలో వెలసిన మరొక చిత్ర నిర్మాణ సంస్థ. ఈ సంస్థను స్థాపించిన టి. నరసింహారెడ్డికి, ఒక అనుభవజ్ఞుని అండదండలు లభించాయి.

హాస్యనటనలోనేగాక, గుణచిత్ర నటనలో కూడా అద్వితీయుడు అనిపించుకుంటున్న అల్లు రామలింగయ్యకు అనుచరుడుగా, శిష్యుడుగా, కార్యదర్శిగా, ఆత్మీయుడుగా వుంటున్న భాస్కర రావు (గోటేటి హరిహర భాస్కరరావు) శ్రీ బాలాజీ సినీ ఎంటర్‌ప్రైజెస్ స్థాపనకు ముఖ్యుడు అయ్యేండ, చిత్ర నిర్మాణంగూర్చి అధైర్యం అనవసరం.

ప్రముఖ నవలా రచయిత్రి అరెకపూడి కౌసల్యాదేవి విరచితమయిన కథ ఆధారంగా "పసుపుతాడు" చిత్రనిర్మాణం కొత్త ... పాతల మేలి కలయికతో ప్రారంభమయ్యే మంచిరోజు దగ్గర్లోనేవుంది. ఇద్దరు అక్కచెల్లెళ్ల మధ్య ఏర్పడిన విభిన్న అభిప్రాయాల సంఘర్షణ సారమే "పసుపుతాడు" కథ అన్నారు, సమర్పకుడు భాస్కరరావు.



'ఆడవాళ్లు—అపనిందలు'లో ప్రసాద్, జయంతి



'బతుకే ఒక పండుగ'లో రమాప్రభ, సూర్యకాంతం



డిస్ట్రిబ్యూటర్సు: మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్ [ప్రై] లిమిటెడ్ 156, వస్త్రలత, విజయవాడ *** మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్ [ప్రై] లిమిటెడ్, 7-3-710, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్.

MCL-170 T/

సినిమా

అమెరికా అమ్మాయి

నవత చిత్ర నిర్మించిన ''అమెరికా అమ్మాయి'' వర్ణచిత్రాన్ని, స్థానిక రాజలక్ష్మి థియేటర్లో కొందరు చూశారు. అందరికీ తృప్తిని కలిగించింది. కథావస్తువులో కొత్తదనం వుండడం ఒక కారణం అయితే, నటీనటులందరూ బాగా నటించడం మరో కారణంగా పేర్కొనవచ్చు.

విదేశాన్నుంచి వచ్చిన అమ్మాయి భారతీయుల సాంప్రదాయాన్ని, సంస్కృతిని, మాంగళ్య మహిమను, ఆచరణలో పెడితే, స్వదేశంలో వున్న అమ్మాయి పాశ్చాత్యా నాగరికతకు దాసురాలయ్యింది. ఈ భిన్న మనసత్వాల మీద అల్లబడిన బహు చక్కని కథే ''అమెరికా అమ్మాయి''

'' అమెరికా అమ్మాయి '' వర్ణచిత్రంలో పాశ్చాత్య నాగరికతను అలవర్చుకున్న అమ్మాయి పాత్రను ''దీప'' పోషించింది. పాలబుగ్గలతో, విలక్షణమైన ముఖంతో, విశాల నేత్రాలతో చూపరులకు కనువిందు కలిగిస్తుంది. (దీపకు బంగారు భవిష్యత్తు వుంది.)

భారతీయ సంస్కృతిని గౌరవించి, ఆచరించిన అమెరికా అమ్మాయి పాత్రను పాశ్చాత్యనటి దేవయాని పోషించింది. చీరకట్టు, బొట్టు దేవయానికి చక్కగా వున్నాయి.

అన్నదమ్ములుగా శ్రీధర్, రంగనాథ్ ''నువ్వా ...నేనా'' అని నటించారు. వారి తండ్రిగా గుమ్మడి గంభీరంగా నటించారు. ''దీప'' కు తండ్రిగా కాంతారావు ఖచ్చితంగా నటించారు.

హాస్యపాత్రలకు రాజబాబు, రమాప్రభ పూర్తి న్యాయం చేశారు.

''అమెరికా అమ్మాయి'' చిత్రాన్ని వుషారుగా చిత్రించిన దర్శకుడు సింగీతం శ్రీనివాసరావును, మధురమైన సంగీతాన్ని సమకూర్చిన జి. కె. వెంకటేష్‌ను ప్రత్యేకంగా అభినందించాలి. ఈ చిత్ర నిర్మాతలు కృష్ణంరాజు, సుబ్రమణ్యం రాజు గార్లు చిత్రాన్ని అమ్మడం అనవసరమని యీ విలేఖరి అభిప్రాయ పడుతున్నాడు.

కలర్ కథానాయిక

అందమైన ముఖం (ఫొటో జెనిక్) వుండడం ఎంత అవసరమో, అదృష్టం కలిసిరావడం కొందరికి మాత్రమే లభించగల వరం.

అట్టి వరాన్ని పొందిన వారిలో జయప్రద ఒకత్తె. జయప్రద అంతటి లక్కీస్టార్ మరొకరు లేరనడం నిజం.

ఆమె వచ్చి రెండు సంవత్సరాలు దాటిందనుకుంటా. తక్కువకాలంలో ఎక్కువ చిత్రాలలో, (పెద్ద సంస్థలు...దర్శకులు) జయప్రదకు స్థానం దొరకడం అదృష్టం కాదా !

ప్రస్తుతం జయప్రద నటిస్తున్న చిత్రాలన్నీ కలర్ కావడం మరొక విశేషం.

ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థలు డి. వి. ఎస్, అమృతా ఫిలింస్, లక్ష్మీఫిలిం కంబైన్స్, పి. ఎస్. ఆర్. పిక్చర్స్, సత్యచిత్ర, సమత ఆర్ట్స్, పల్లవి ఆర్ట్స్, రామకృష్ణ సినీ స్టూడియోస్ నిర్మిస్తున్న కలర్ చిత్రాలలో జయప్రద నాయికగా నటిస్తోంది.

◯◯*◯*◯* 'అమెరికా అమ్మాయి'లో దేవయాని, శ్రీధర్ *◯*◯*◯*◯*



హాయిని గొలిపే తొలిరేయి

ప్రేక్షకులు కోరేది వినోదాన్ని, రెండు గంటల మనశ్శాంతిని. మనసుకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని అందించే కథావస్తువును సృజనా కంబైన్స్‌వారు జగన్మోహనరావుగారిచేత రాయించుకున్నారు.

జగన్మోహనుని కథకు, గణేష్‌పాత్రో సరళమయిన, సరసమయిన సంభాషణలను సమకూర్చారు. సుమధుర సంగీతాన్ని సత్యం సమకూర్చడంలో అసాధ్యుడయ్యె !

> **ఆయుధ పూజ !**
>
> విమానాల వేగాన్ని పెంచి
> దేశాల మధ్య అపార్థాల
> అంతఃకలహాల దూరాన్ని త్రెంచు
> అణుశక్తి ''ముక్కు మలిమి''
> దీపాల తోరణాలు వెలిగించు
> ఈ ప్రపంచంలో రాతిరే ఉండదు
> వియద్గంగ కెదురీది
> గ్రహాంతర సీమల ''డేరాలు''
> నిర్మించు మార్గాన ముందడుగు వెయ్యి
> ఈసారి దసరా పండగకి
> నువ్వీతీరున ఆయుధ పూజ
> చేసి జగతి శాంతి సౌఖ్యాల
> బాటమీద మరో మైలురాయి వెయ్యి.
>
> — వీరాజీ

''తొలిరేయి గడిచింది'' చిత్రాన్ని చూచినప్పుడు, దర్శకుడు రామిరెడ్డి రాజ్యమేలిన నిజం వెల్లడయ్యింది. చిత్రం ఆద్యంతం ఎంతో ఆసక్తిగా, యింటరెస్టింగుగా, టెంపో చెడకుండా ఎంతో నేర్పుతో దర్శకత్వం ప్రదర్శితమైంది.

ప్రధాన తారలందరూ పాత్ర పోషణలో ఫస్టు అనిపించుకున్నారు. ''తొలిరేయి గడిచింది'' చిత్రం నిర్మాత గోపాలకృష్ణారెడ్డికి, ఘన లాభాలను ఆర్జించిపెడుతుంది.

బాలయ్య చిత్రానికి బలే పేరు

మంచి కథలను రాసే సమర్థత ఇంజనీర్ బాలయ్యకు వుందన్న నిజాన్ని ప్రేక్షకులు అంగీకరించారు గాబట్టే, ఆయన తీసిన అన్ని చిత్రాలు విజయాన్ని సాధించాయి.

ఈనాటి బంధము .. ఏనాటిదో

అమృతా ఫిలింస్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న కొత్త చిత్రానికి యిడిన బలే పేరు యిది. ఈ చిత్రంలో కృష్ణ, బాలయ్య, అల్లు రామలింగయ్య, సత్యేంద్రకుమార్, జయప్రద, జయలక్ష్మి, నాగభూషణం ప్రధాన పాత్రధారులు. సహాయ భూమికలను పండరీబాయి, రాధాకుమారి, రావి కొండలరావు ధరిస్తున్నారు.

ఈ రొమాంటిక్ సోషల్ చిత్రానికి అప్పలాచార్య రచన్ను, ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రహణాన్ని, రాజేశ్వరరావు సంగీతాన్ని, కుదరవల్లి శిల్పాన్ని నిర్వహిస్తున్నారు. కె. ఎస్. ఆర్. దాసు దర్శకుడు.

''ఈనాటి బంధము... ఏనాటిదో'' చిత్రం ఆనాటివారికి, యీనాటివారికి కూడా నచ్చే కథను గొనియున్నది. శ్రీ ఫిలింస్ విడుదల. నిర్మాతలు : అలపర్తి సూర్యనారాయణ, మన్నన వెంకట్రావ్.

— శ్రీనివాస్

శోభాదేవి

మాదిరెడ్డి సులోచన



శోభాదేవి యూనివర్సిటీ ఫస్ట్‌న బి. ఏ పాసయింది. మంచి వక్తని, ఆధునిక భావాలుగల స్త్రీ అని, ధనవంతుల అమ్మాయి అయినా గర్వం లేదని అందరూ చెప్పుకునేవారు. గర్వం ఉండకూడదు మరి! ఆమెకు వచ్చిన బహుమతుల్నీ సోషలిజమ్ పై వ్యాసం రాస్తే, మాట్లాడితే వచ్చాయి.

"నాన్నా! మనము కార్లమీద తిరిగితే కాలికి చెప్పయినా లేక తిరిగే అట్టడుగున ఉన్నవాడి గురించి ఆలోచించరేం?" అని వాదించేది.

"నేను ఆలోచించినంత మాత్రాన వారికి ఒరిగేది ఏమీలేదు వాళ్ళూ తమ గురించి ఆలోచించాలమ్మా" అనేవారు ఆయన

"ఛ... దానికి బొత్తిగా సోషలిజమ్ తెలియదు." విసుక్కుంది. ఆమె ఇలా ఆలోచిస్తుండగానే అమెరికానుండి, మంగాపురపు భూస్వామి రామలింగం కొడుకు శ్రీకాంత్ దిగాడు, శోభను మెచ్చి మెడలో తాళి వేశాడు. ఇది తన భావాలకు గొడలి పెట్టయినా అభ్యంతర పెట్టటానికి కారణం దొరకలేదు. శ్రీకాంత్ అందమయినవాడు, ఐశ్వర్యవంతుల ముద్దుబిడ్డడు. లక్ష్మీ, సరస్వతి ఒక చోట ఉండవంటారు. శ్రీకాంత్‌ను ఇద్దరూ కనికరించారు. ఇంజనీరింగ్ పాసయ్యాడు. అమెరికావెళ్ళి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు. మంచి ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అతను ఉద్యోగం చెయ్యకపోయినా పరవాలేదు ఉద్యోగము పురుషలక్షణము అనుకున్నాడేమో, ఉద్యోగం చేస్తాను అన్నాడు. సరదాపడుతున్నాడని తల్లిదండ్రులు అంగీకరించారు.

వివాహమయిన వారం రోజులకు శ్రీకాంత్ వెళ్ళిపోయాడు. కన్ఫర్మ్ టికెట్ దొరికితే భార్యను ఓదార్చి, నెలరోజులలో రప్పించుకుంటానని చెప్పి, వెళ్ళిపోయాడు. రామలింగంగారు కూతురయినా కొడుకయినా శోభే కాబట్టి, కొడుకు టికెట్టు పంపేవరకు తమ దగ్గరే ఉండాలని కోరాడు. శోభాదేవి సంతోషంగా అంగీకరించింది. ఆమె భావుకురాలు ఏదొచ్చినా పట్టటం కష్టం. నా తల్లి, తండ్రులు నన్నెంతగా ప్రేమిస్తారో ఆయన తల్లిదండ్రులు అంతేగా! అత్తమామలను శత్రువులుగా చూడటం మామూలు స్త్రీలు, మూర్ఖులు చేసేపని అనుకుంది. ఆమె

భావము గ్రహించిన రామలింగం గారు ఆనందముతో పరవశించి పోయ్యారు. కోడలంటే నెత్తిన పెట్టుకునే దేవత అతనికి. ఆడపిల్లలు లేనందున అతని భార్య శ్రీలక్ష్మికి కూడా కోడలంటే అభిమానమే.

రామలింగం గారిది పెద్ద భవంతి. పన్నెండు జతల యెడ్లున్నాయి. పదిమంది జీతగాళ్ళు ఉన్నారు. గేదెలు, ఆవులు వాటిని మేపడానికి ఇద్దరు కుర్రవాళ్ళున్నారు. జీపు, డ్రయివరు వేరే ఉన్నారు. వంటామె సైతం పనులకు మనిషి ఉన్నారు. "మామయ్యా! మీ ఇద్దరికోసం ఇందరు మనుషులెందుకు?" వచ్చిన మర్నాడే అడిగింది. పేపర్ చదువుతున్న రామలింగం చిన్నగా నవ్వాడు.

"ఇదో చిన్న పరిశ్రమ లాంటిదేనమ్మా. ఇంతమందికి పని కల్పించామన్నమాట." అన్నాడు.

"ఐసీ..." అర్థం అయినట్టు తలాడించింది. ఫలహారాల వేళ అత్తను కూడా తెచ్చి మామగారి ప్రక్కన కూర్చునేలా చేసింది. ఆయన ముసి, ముసిగా నవ్వాడు భార్యను చూచి. ఆమె తన కోడల్ని చూచి గర్వించింది. ఫలహారం కాగానే శోభ పెరట్లోకి వెళ్ళింది. అక్కడున్న వసారాలో నల్గురయిదుగురు జీతగాళ్ళు చద్దన్నం తింటున్నారు. అది చూచిన ఆమె హృదయము భగ్గుమంది.

"అత్తయ్యా!" ఇంట్లోకి వచ్చింది.

"ఏమిటమ్మా! కాసేపు మీ మామగారితో కేరమ్స్ ఆడుకో, ఈ లోపల వంటింట్లో పని కాస్త పూర్తి చేసుకుని నేను వస్తాను" శ్రీలక్ష్మి అన్నది, వంటావిడకు సామాన్లిస్తూ.

'అదికాదత్తయ్యా, మినుములు పండించే జీతగాళ్ళకేమో చద్ది అన్నము, మనకు వడలా! షేమ్, మన దేశం బాగుపడదు.' అన్నది బాధగా.

"కష్టం చేసేవారికి మనమిచ్చే నాల్గు వడలు చాలవమ్మా" శ్రీలక్ష్మి నచ్చ చెప్పాలని చూచింది.

"మీకు వారిని తనతో సమంగా చూడటం ఇష్టంలేదు. రేపటినుండి ఫలహారాల బాధ్యత నాకు వదిలివేయండి" అన్నది.

"అలాగే" ఆమె చిరునవ్వుతో అంగీకరించింది. శోభాదేవికి యెన్నో అవకతవకలు కనిపించాయి. డ్రయివర్ రాము యెంతో మంచివాడు. మామగారు రామిగా, అంటూ అతడ్ని చిన్నచూపు చూస్తాడు. పనిమనిషి వెంకి మాత్రం, యెంత వినయం ఎంత విధేయత. అత్తగారు దాన్ని రాచి రంపాన పెడుతుందనిపించింది. తమకేం కావాలో తమకు తెలియని ఈ అమాయకులకు కనువిప్పు కల్గించాలి. ఇంట్లో ఎలాంటి మార్పులు కావాలో ఆలోచిస్తూ గడిపింది శోభాదేవి.

మర్నాడు జీతగాళ్ళు, పనిమనిషి డ్రయివరు. మాలి అందరూ ఒకే పంక్తిన కూర్చుని ఇడ్లీలు తిన్నారు. అప్పటికే నాల్గు అయ్యాయి. వారింకా అలాగే కూర్చున్నారు. వంటింట్లోకి వచ్చింది. వంటామె తీసిన మరో వాయి తీసుకువెళ్ళి అందరికి వడ్డించింది. ఆ రెండు తిని రాములు లేచాడు. అయ్యగారితో బయటికి వెళ్ళిన రాములుకు టిఫిన్లు, కాఫీలు అలవాటే. అతడిని చూచి మిగిలిన వారు తప్పదన్నట్టు లేచారు.

"పాపం! యెన్నడూ యెరగంది ఈ నాడు పెడితే అసలు తృప్తి కలగనట్టుంది. నాల్గు రోజులు తింటే అదే అలవాటవుతుంది" అనుకుని అందరికీ కమ్మటి కాఫీ కలిపి పోసింది.

"నీయవ్వ చేదు" వెంకి మోరిలో పొయ్యటం చూచింది. ఆ మధ్యాహ్నమే కూర్చుని, తను తెచ్చిన మార్పుల గురించి ఓ నాల్గు పేజీల ఉత్తరం భర్తకు వ్రాశాక తృప్తి కల్గింది. కొన్నిసార్లు కోడలి పనులు చికాకు కల్గించినా, 'అంత దూరం వెడితే మళ్ళీ యెప్పుడు!' నిట్టూర్చేవారు. అందుకే ఏ పనిని ఆక్షేపించలేదు. సాయంత్రం శోభ మేడదిగి వచ్చేసరికి రాము మామిడికాయలు లెక్క వేస్తున్నాడు. అతని శరీరం చెమటలు కక్కుతుంది. అది భరించలేక ఫ్యాను వేసింది, యెండనపడి వచ్చాడని ఓ గ్లాసు నిమ్మరసం ఇచ్చింది.

"త్రాగుబోతు వెధవ! వాడికి నిమ్మరసమో లెక్కా?" శ్రీలక్ష్మి విసుక్కుంది.

"అది కాదత్తయ్యా' వాళ్ళకు దాహము వేస్తే నిమ్మరసం లాంటివి దొరక్క, ఏదో దొరికింది త్రాగుతారు అన్నది. ఆమె మాట్లాడలేదు. ఆ రాత్రే మామగారి ముందో ప్రణాళిక ప్రవేశ పెట్టింది.

"మనకు యెక్కువగా ఉన్న పొలాలు యెలాగు సీలింగ్‌లో పోతాయి. మన క్రింద పని చేసే వారందరికి పదియెకరాల భూమి, అందరికి ఇళ్ళస్థలము ఇవ్వాలి మామయ్యా" అన్నది.

"ఇవ్వవచ్చమ్మా. ఒక సంగతి యెప్పటికి గుర్తుంచుకో తేరగా వచ్చిందాని విలువ వాళ్ళకు తెలియదమ్మా. మాకు కావాలి, మేము నల్గురిలా బ్రతకాలి అన్న తలపు వారికి రావాలి" రామలింగం నచ్చచెప్పాడు.

"అదంతా ధనికవర్గం చేసే అన్యాయం" అరిచింది. వాదోప వాదాలు జరిగాయి. రామలింగంగారు, అందరిని పిలిచి, కోడల్ని సంప్రదించి, ఆమె ఇవ్వమన్నట్టే పొలం, ఇళ్ళస్థలం ఇస్తానని వాగ్దానం చేశాడు. శోభాదేవి సంతోషించింది. తనలా పట్టుబడితే, ఒక సంవత్సరములో దేశమంతా సోషిలైజేషన్ అవుతుందనిపించింది.

వారం రోజులు గడిచాయి. ఆ రోజు ఉపమా గిన్నెతో జీతగాళ్ళకు వడ్డనకు వచ్చింది శోభ. అందరూ ఇబ్బందిగా చూచారు. శోభ ఏమిటన్నట్టు చూచింది.

'పెద్దమ్మగార్ని పిలువండి..." రాములు అడిగాడు.

"నేను వడ్డిస్తున్నానుగా ..." అన్నది. తను వినుక్కుందా, ఏం జరిగిందని జ్ఞాపకం చేసుకుంటూ.

"మీరు కూకోండి కోడలమ్మా" మాలి సలహా ఇచ్చేడు. శోభ లోపలికి వెళ్ళి అత్తగార్ని పంపింది. ఆమె ఏం పెడుతుందో చూద్దామని పదినిమిషాల తరువాత తొంగి

తల్లి మనసు

ఆవేదన పొందుతోంది
ఆరాటం చెందుతోంది
కన్నతల్లి కలతజెంది
చిన్నవోయి కూర్చుంది
తెలుగునాట కని పెంచి
తెలుగుమాట వినిపించి
సంస్కారం కలుగాలని
సత్పురుషుడు కావాలని
విశేషంగా డబ్బిచ్చి
విదేశాలకు పంపిస్తే
తిరిగొచ్చిన చిరంజీవి
మరియాదను పాటిస్తూ
"అమ్మా" అని నోరారా
అంటాడని ఆశిస్తే
'మమ్మీ' అని పిలిచాడు
మాతృభాష మరిచాడు.

—శేషభట్టర్

శో భా దే వి

చూచింది. అన్నము ఆవకాయ ఆవురావురు మంటూ తింటున్నారు.

"అమ్మ... యెనిమిద్దినాల నంది కడుపు మాడి పోయిందనుకో"

"అవ్వమ్మా! ఆ తిండ్లు మాకెందుకు?"

"కొత్త కోడలు బాధపడుతుందని ఊరుకున్నాము." రకరకాల మాటలు వినిపిస్తున్నాయి. శోభకు మండిపోయింది. 'ఛీ ... విశ్వాసము లేనివారు. అదే బానిస బ్రతుక్కి అలవాటు పడ్డారు...' అనుకుంది ఆరోజంతా శ్రామిక జనాన్ని మనసులో తిట్టుకుంటూ బయటికే రాలేదు.

రామలింగం దంపతులు కంగారు పడ్డారు. సిటీలో హాయిగా సినిమాలు చూస్తూ తిరిగిన పిల్ల ఒకేసారి పల్లెలో ఇన్నిరోజులుండటం చిరాకేమరి. సాయంత్రం సినిమా ప్రపోజల్ పెట్టారు. అత్తమామలతో సినిమాకు బయలుదేరింది. హాలుదగ్గర, రాములు వెళ్ళి మూడు టిక్కెట్లు తెచ్చాడు.

"నీకేది ?" అన్నది శోభ.

"వాడికి డబ్బులిస్తాను. క్రింది తరగతిలో వెళ్ళి కూర్చుంటాడు." అని మామగారంటున్నా వినక టికెట్టు తెచ్చుకోమని డబ్బులిచ్చింది. రాములు వెళ్ళాడు.

"వాడు క్రింది తరగతిలో కూర్చుని చూస్తే వాడికో అవుట్‌లెట్ ఉంటుందమ్మా హాస్య సన్నివేశాలకు ఫ్రీగా నవ్వుతాడు, వీరోచిత సన్నివేశాలకు యెగురుతాడు. డాన్సులు వస్తే ఈలవేస్తాడు..."

"మీరన్నీ ఇలాగే చెబుతారు. అతను మన దగ్గర ఉద్యోగి. గౌరవంగా చూడాలి" అన్నది. ఫస్ట్‌బెల్ అయినా రాములు రాలేదు.

"వాడు రాడమ్మా, తొంబయి పైసల టికెట్టు కొని, రెండు రూపాయలు జేబులో వేసుకొని ఉంటాడు." అన్నది శ్రీలక్ష్మి.

"ఇంటికి వెళ్ళాక, మీరు ఏమంటారోనని భయములే" అన్నది: ఆ సినిమాలో కూడా ధనవంతులు చేసే దౌర్జన్యమే చూసారు. ఆ క్షణంలో అత్తమామలు భూతాల్లా కనిపించారు. నుదుట పట్టిన చిరు చెమట తుడుచుకున్నది.

హోటల్‌కు వచ్చారు సినిమా కాగానే, డ్రయివరుకు మామగారిచ్చే రెండు రూపాయలు సరిపోతాయా, అనుకుని, కర్చీఫ్ మరిచాననే నెపంతో వచ్చి, మరో అయిదు రూపాయలు ఇచ్చింది.

వాడు సంతోషంగా సలామ్ చేసి వెళ్ళిపోయాడు. ఆతరువాత తృప్తిగా భోజనము చేసింది. ఆర్రాత్రి ఇంటికి వస్తూనే భర్తకు ఉత్తరము వ్రాసింది.

రాముడికి లెక్కలు నేర్పుతుంది. నాడు సెంట్రోలు బంకు దగ్గర వందరూపాయల నోటిచ్చి చిల్లర తక్కువ తెచ్చాడు. అది వాడి తప్పుకాదు.వాడి విద్యాహీనత అనుకుంది. ఆ రోజు నుండి వాడికి కాస్త సమయము దొరికితే చాలు లెక్కలు చెబుతుంది.

"రాముడూ! పళ్లబుట్టలు తీసుకువెళ్లి రాజారావింట్లో ఇచ్చిరా" రామలింగం గారు ఆజ్ఞాపించి పొలాలవైపు వెళ్ళిపోయాడు.

రాముడు లేచాడు. నిజానికి లెక్కలంటే వాడికి తలనొప్పి వస్తుంది.

"పోదువుగానిలే. అదేం డ్యూటి కాదు కదా" అని ఇంట్లోకి వచ్చింది. ఇంట్లో యెక్కడ పని అక్కడే పడిఉంది. ఆ రోజు శుక్రవారము. శ్రీలక్ష్మి గుడికి వెడుతుంది. లేచి బయటికి వచ్చింది. యెంకి హాయిగా కూర్చుని చంటిపిల్లడికి పాలు కుడుపుతూ, యెడపిల్ల తలలో పేలు కుక్కుతుంది.

"యెంకమ్మా! ఇల్లు శుభ్రం చెయ్య లేదేం ?"

"జర చేసుకోరాదమ్మ. పోరడు ఏడుస్తున్నడు" నిర్లక్ష్యంగా జవాబు ఇచ్చింది.

"నీ పని నీవు చేయాలి. కావాలంటే సాయం చేస్తాను."

"ఏమన్నా జేసుకో. ఈ పూట పోరడు లేవనియ్యడు." దాని వైఖరికి కోపం ముంచుకు వచ్చింది. ఇంట్లోకి వచ్చి కోపంగా ఇల్లు శుభ్రం చేసింది. బయట హాల్లోకి వచ్చేసరికి, రామలింగం కూర్చునే కుర్చీలో కూర్చుని పేపర్ చేతిలో పట్టుకొని ఫ్యాన్ వేసుకున్నాడు రాములు. ఆ దృశ్యము యెందుకో సహజంగా కనిపించలేదు. విసుక్కుని తలుపు గట్టిగా శబ్దం చేసింది. అతను ఇటు చూచినా లేవలేదు.

"యెంకటేశలో మంచి సినిమా వచ్చిందట..." అన్నాడు. అమ్మగారు, శోభమ్మా అనే సంబోధనే లేదు. అక్కడ నిల్చోలేనట్టు వెనక్కు వచ్చేసింది. ఆమెకు కోపంగా, చికాకుగా ఉంది.

'కోపమెందుకు, ఒకనాడు నువ్వే వేశా

మీ తల్లి ఇచ్చిన సలహాను నమ్మండి



మీ పాప ఏడ్చినప్పుడు,
మీ అమ్మమ్మ చెప్పినట్లుగానే,

వుడ్‌వార్డ్స్ గ్రైప్ వాటర్

వాడమని చెప్తుంది.

100 ఏళ్లుగా మాతృలోకం విశ్వసించినది



శోభాదేవి

పుగా ఫ్యాన్' అని మనసు నిలదీసింది. ఆమె ఇల్లు శుభ్రం చేస్తుండగా రామలింగం వచ్చాడు. ఆ వెనుక భయంగా చూస్తూ మాలి, ఈడ్జి సత్తయ్య వచ్చాడు.

"నాదేం తప్పులేదు దొరా! మీ మాలితన పేర వ్రాసిన కాగితం తెచ్చాకే తీసుకున్నాను." అన్నాడు సత్తయ్య.

"ఏరా వెధవా! ఇల్లు కట్టుకోరా అని స్థలం ఇస్తే అమ్మకానికి పెడతావా?" రామలింగం మాలిని బెడా, మడా తిట్టేశాడు.

"అప్పు శాన అయినద్దొరా..."

"మళ్ళీ తిరుగ తన్నాలి వెధవను. ఆ వంద రూపాయలు నేను కడతాను" రామలింగం గారు వందరూపాయలు కట్టి, కాగితాలు తీసుకుని, మాలిని కూకలువేసి పంపించి వేశాడు. అంతవరకు నింపాదిగా కూర్చున్న వెంకి బయట శ్రీలక్ష్మి చప్పుడు వింటూనే పిల్లలను కూర్చుండబెట్టి చీపురు తీసుకుంది.

అయిదారు రోజులుగా పట్నం వెళ్ళి వస్తోంది శోభాదేవి. వీసా కొరకు తిరుగుతుంది. టిక్కెట్లు వచ్చేశాయి. ఒక వారం అత్తగారింట్లో వుండి, పుట్టింట్లో మరో వారం ఉండి భర్త దగ్గరకు పోదాం అని నిర్ణయించుకుంది. చాలావరకు కొంకర్మ విషయము వదిలేసింది.

"మన తోట చూచి వద్దాము శోభా ఈ రోజు."

"అలాగే అత్తయ్యా" అన్నది. త్వరగా జడ అల్లుకుని సాయంత్రం పూట అత్తమామలు వెంట రాగా బయలుదేరారు. వారు తమ పొలాలు, పశువులను అన్నీ చూపారు.

"తోటలోకి కాస్త నెమ్మదిగా వెళ్ళుదాం శోభా. మాలిని మంచి మూడ్‌లో చూద్దువు. కల్లుకుండ వదలడు" రామలింగం నవ్వాడు.

మెల్లగా మాలి గుడిసె వైపు వెళ్ళారు. మాలి, డ్రయివర్ రాముడు; చీట్లపేక ఆడుతున్నారు. కల్లు ముంతలు దూరంగా విసిరివేశారు.

"కోడలమ్మ...బూమిప్పిస్తే అప్పు కట్టుకున్న. వచ్చింతావుకె పోయిందిరా రాములు నా బూమి..."

"నీకు భూమిచ్చిందేమో. నాకు అంతా ఇవ్వటానికి రడిరా..."

"అంతం టె...యెంతరా..."

"ఓర్నియబ్బ! ముసలోడివి బలె మజాక్

జేస్నవు వయసుల ఉన్న పిల్ల. మొగుడు సము దమవతలుండు, ఒంటరిగ ఉండ నాకు సింగల్ (సిగ్నల్) ఇచ్చిందే. పెద్దయ్యకు జడసి ఊరకున్న దొర జంకాయల ఉంటడి.'

"నిజమేనన్నట్టూ! నీ అదృష్టం కూల!"

"మెల్లగ అడుగుతావు. సేన్మల తన పక్కన కూసోనాలని; అత్తమామ ఉండగానే పట్టుపట్టింది, అనుకో...!"

శోభాదేవి వినలేక పోయింది. నిలువెల్లా కంపించి పోయింది. రామలింగం రాముల్ని నాల్గు తన్నాడు పడబోతున్న కొడల్ని పట్టుకుంది శ్రీలక్ష్మి. ఇంటికి వచ్చి, రెండుగంటలు ఉపచారం చేశాక కోలుకున్నది శోభాదేవి తన ప్రక్కన ఇరువైపులా ఉన్న అత్తమామలను చూచి సిగ్గుతో తలవంచుకుంది.

"మామయ్యా..." నోరు మూతపడినట్టు ఆగిపోయింది. ఆప్యాయంగా అడిగాడు.

"ఏమిటమ్మా..."

"మీరు... మీరు... వాడు అన్నది నిజం అనుకుంటున్నారా!" అడగలేక, అడగలేక అడిగింది.

"ఛ...ఛ. ఏమిటమ్మా! యెవరో అన్న దానికి అపార్థం చేసుకోవటానికిది జీవితం, సినిమా కాదు"

"మామయ్యా!" ఆశ్చర్యంతో చూచింది.

"అవునమ్మా, నీ విశాల హృదయాన్ని, నీ భావాలను అర్థం చేసుకునే స్థాయికి వారు యెదగలేదమ్మా" అన్నాడు.

"నువ్వేం దిగులు పెట్టుకోకు, అంత సంకుచితులు యెవరులేరు" శ్రీలక్ష్మి నచ్చ చెప్పింది. తెల్లవారే సరికి శోభ మామూలుగా అయ్యింది. మామగార్కి కాఫీ తెచ్చింది.

"శోభా! నువ్వు తెచ్చుకోమ్మా."

"అత్తయ్యను రానియ్యండి, పూజ చేస్తున్నారు" అన్నది. అతని కెదురుగా కూర్చుని.

"మనిషికి తను బాగుపడాలి అనే కోర్కె ఉన్నప్పుడు మనము చేయూతనిచ్చినా ఫరవా లేదు. అలాంటి వాడు చేయూత అవసరం లేకుండానే పైకి వస్తాడు. వీళ్ళంతా ఇంకా నిదురావస్థలో ఉన్నారు. మొదట వాళ్ళు జాగ్రదవస్థలోకి రావాలి. ఇళ్ళు నువ్వు కట్టించినంత మాత్రాన సమస్యలు తీరుతాయా? మొన్న మన మాలి చేసినట్టు, అమ్ముకుని, తాకట్టుపెట్టి పబ్బం గడుపుకుంటారు." అన్నాడు తాపీగా.

"అవును, ఈ నెల రోజుల పల్లె జీవితం చూచాకా చాలా విషయాలు అర్థం అయ్యాయి మామయ్యా. వారు అధికారానికి తప్ప ఆప్యాయతకు విలువ ఇవ్వరు. ఆప్యాయత విలువ వారికి తెలియాలి" అన్నది.

"కొన్నాళ్ళు అధికారము క్రింద అణగి, మణిగి బ్రతికారు. ఇప్పుడు అట్టడుగున ఉన్నవాడు 'అసహాయుడు' 'వెనుకబడ్డవాడు' అనే నినాదాల చాటున తన్ను తానే వంచించుకుంటున్నాడు. మీ యువతరానికి చేతనయితే ఒక్కపని చేయండమ్మా. మనిషి పరాన్నజీవి కాదు జీవిత పోరాటంలో తనకు తానే మనిషిగా నిలబడాలని, ఇన్ని పార్టీలు వస్తున్నాయి. ఏం సాధిస్తున్నాము?'

"మీరేపార్టీ మామయ్యా!" నవ్వుతూ అడిగింది శోభ.

"ఆ పార్టీ అంటేనే ఎలర్జీ నాకు మనుష్యుల్ని ఒకప్పుడు మతము పిచ్చివారిని చేస్తే, ఇప్పుడీపార్టీలు చేస్తున్నాయి. తోటి మనిషిని మనిషిగా చూడగల్గిననాడు మనము, మనుష్య వర్గానికి చెందిన వారమని నమ్మే వాడిని నేను..."

శోభాదేవి ఆలోచిస్తూ ఉండిపోయింది అతనన్న దాంట్లో యెంత నిజం ఉందని.

"నా కోసం కూర్చున్నావా! మామయ్యతో కాఫీ త్రాగవలసిందమ్మా" అన్నది శ్రీలక్ష్మి జుట్టు ముడి వేసుకుంటూ. అత్తగారిని చిత్రంగా చూచింది. నాస్తిక వాదిలా ఉండే భర్తతో, ఈ భర్తురాలు యెలా కాపురం చేస్తుందా అని.

"మీ ఇద్దరికే కాదు. నాకు పట్టుకు రావోయ్ కాఫీ?" రామలింగం కేక వేశాడు.

"మామయ్యా! మీకు నమ్మకం లేని విషయాలలో అత్తయ్య తల దూర్చడం మీకు సమ్మతమేనా!"

"చూడమ్మా, అక్కడే మనకు కావలసింది విశాలదృక్పథం కావాలి. నీ భావాలు తెలసు' నన్నెన్నడూ ఆమె పూజలు చెయ్యండి, కళ్ళు పోతాయి అనలేదు ఆవిడ పూజలతో విసిగెత్తించడం గాని, హాని చేయటం గాని చూడలేదు. అందుకే నేను ఆక్షేపించను"

ఎందుకు?

క్రియకు ప్రతి క్రియ
వుంటుందంటారు
తిట్టుకు తిట్టు—
గుద్దుకు గుద్దు—
తగుల్తూనే వుంటాయి
కాని ఎందుకు మరి?
ముద్దుకు ముద్దు
ఇమ్మంటే మూతి
పండ్లు రాలుతాయి?

— పి. లక్ష్మణరావు

అన్నాడు. ఆమె అత్తగారిచ్చిన కాఫీ అందు కుంది. పుట్టింట్లో అంతా చదువుకున్న వారే. తల్లి కోడళ్లకు కాఫీ ఇవ్వటం చూడ లేదు. ఆమె నిదురలో కూడా తను ఏమిటో గుర్తుంచు కుంటుంది.

శో భా దే వి

"చూడమ్మ మనము ఆవేశంలో, యెవరినో ఆకర్షించాలని కాక, ఆలోచనతో యెవరి నిందయినా యెదురుకోవలసి వచ్చినా ఒక మంచి చేయాలని సంకల్పించుకోవాలి... తీసుకో కాఫీ చల్లారి పోతుంది." అతను అన్న మాటలు ఆలోచిస్తూ తన ఆవేశం, ఆలోచన యెంతవరకు సమంజస మయినవని ఆలోచిస్తూ కూర్చుంది శోభాదేవి.

క్షయ – 1

డా॥ ఓ. ఏ. శర్మ

డాక్టరు ఓరుగంటి ఆంజనేయశర్మగారు 1924లో జన్మించారు. ఎమ్.బి.బి.ఎస్.లో వీరిది ప్రథమస్థానం. 1953లో తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగము చేశారు. ఎమ్. డి. పట్టభద్రులు.

1964 లో సివిల్ సర్జన్‌గా, 1965 లో ప్రొఫెసర్‌గా నియమించబడ్డారు. ఎన్నో వైద్య సమావేశాలలో పాలుగొన్నారు. రొమ్ముకి సంబంధించిన వ్యాధులలో ప్రత్యేక కృషి చేశారు. అమెరికాలోని "కాలేజిఆఫ్ ఛెస్ట్ ఫిజీషియన్స్" లో వీరు సభ్యులు.

ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రొమ్ము వ్యాధుల శాఖ ప్రొఫెసర్‌గా ఉంటూ; రొమ్ము వ్యాధుల, క్షయ ఆసుపత్రికి డిప్యూటీ సూపరింటెండెంటుగా కూడా ఉంటున్నారు.



ముందుమాట

క్షయ అంటె నయంకాని జాడ్యమన్న భ్రాంతికి నేడు అవసరం లేదు.

ఈ వ్యాధిమీద జరిగిన పరిశోధనల ఫలితంగా దాని అవతరణని అర్థం చేసుకొనగలుగుతున్నాము.

క్షయ క్రిములవలననే కలుగుతుందని తెలిసిపోయింది. చికిత్స దీనికి అనుగుణంగా జరుగుతుంది.

మన దేశంలో నూటికి 82 మంది గ్రామాలలో జీవిస్తున్నారు. అంటే, దేశం జనాభాలో 82 శాతం వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నమాట.

మొదటిలో ఆసుపత్రులు, ఇతర చికిత్సా కేంద్రాలు నగరాలలోనే ఉండేవి. ఇప్పుడు క్షయ నిరోధ కార్యక్రమాలు ప్రతి జిల్లాలోనూ నెలకొల్పి జబ్బుని అదుపులోకి తీసుకువస్తున్నారు.

ఈ సందర్భంలో ఒక ముఖ్యమయిన విషయాన్ని గురించి చెప్పాలి. క్షయకి వాడే మందులు కనీసం ఒక ఏడాది పాటయినా వాడాలి. మధ్యలో నిర్లక్ష్యం మంచిదికాదు.

ఒక మందు తయారు వెనుక ఎంతో చరిత్ర, కృషి ఉంటాయి. జబ్బుని నిర్మూలించ గలిగిన అవుషధాన్ని ముందు వివిధ ప్రాణులమీద – కుక్క, చెవులపిల్లి, చుంచు వంటి వాటిమీద – ప్రయోగించి ఫలితాలను గమనించి, ఆ తరువాత మోతాదు(డోసేజి)ని నిర్ణయించి గాని మనుష్యుల మీద వాడరు.

రోగం అంటుకున్న వ్యక్తి దేహంలోని సూక్ష్మక్రిములని కొన్ని మందులు నాశనం చెయ్యగలవు. కొన్ని సందర్భాలలో క్రిములు చనిపోకుండా తమ ఉధృతాన్ని, పటుత్వాన్ని కోలుపోయి మృతజీవులుగా మారుతాయి. క్రిములు నిప్పుకణాలలాగ రగుల్కొని పెరిగిపోయినప్పుడే అవి రోగికేకాక ఇతరులకి కూడా ప్రమాదకరం కావచ్చు.

మన దేశంలో ప్రస్తుతం 80 లక్షల నుంచి ఒక కోటిమంది దాకా క్షయవ్యాధితో బాధపడుతున్నట్లు ఎక్స్‌రే బొమ్మలవలన తెలుస్తోంది.

వీరిలో నాలుగవవంతు క్రిమిపూరితమైన కఫం కలవారు. వారినుంచి ఇతరులకి రోగం సోకే అవకాశం వుంటుంది. పిల్లలకి ఈ ప్రమాదం అధికం.

భారతదేశంలో

1. పట్టణాలలో వలెనే పల్లెలలోకూడా ఈ వ్యాధి అధికంగానే ఉంది.

2. 35 సంవత్సరాలు దాటిన ఆడవారిలోకన్నా మగవారిలోనే ఇది అధికం, వయసు మీరినకొద్దీ పురుషుల ప్రమాదం అధికం అవుతుంది.

3. జనం రద్దీ అధికంగా ఉండే చోటులలో, పూరి గుడిసెలు – మురికి వాడలలో క్షయ వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది.

4. రోగులలో 4 నుంచి 33 శాతం దాకా ఊపిరితిత్తులలో శూన్య ప్రదేశాలు (కేవిటీస్) కలిగి ఉన్నారు.

కఫము : గీతలుగా కనబడేవి క్షయ క్రిములు



రోగనిర్మూలన కార్యక్రమాలు పయి అంశాలని దృష్టిలో ఉంచుకుని అమలు పరచబడుతున్నాయి.

క్షయ క్రిమి ఒక అంగుళంలో 8 వేలవంతు పొడుగు కలిగి ఉంటుంది, వెడల్పు పొడుగులో 10 వ వంతు ఉంటుంది !

సాధారణంగా క్రిములు నాటుకొనే చోట్లు ఊపిరితిత్తులు, బొమికలు, పేగులు, మెదడు మొదలయినవి. ఇవి నాలుగు రకాలుగా విభజింపబడినాయి కూడా – మానవులు, జంతువులు, పక్షులు, ఇతర దినుసులు. వీటిలో మొదటివే మానవులకి అత్యధికంగా వ్యాధి సమస్యలు తీసుకువస్తూ ఉంటాయి.

ఈ క్రిమిని 1882లో రాబర్ట్ కాక్ అనే జర్మనీ శాస్త్రవేత్త కనిపెట్టాడు. అయితే క్షయ రోగాన్ని మానవులు అనాదిగా గమనిస్తూనే ఉన్నారు. వేలసంవత్సరాల కింద పూడ్చబడిన ఈజిప్టు దేశపు శవాలలో ఇది ఉన్నట్లు ఇటీవలిపరిశోధనలు తెలుపుతున్నాయి.

భారతదేశంలో నాలుగువేల ఏళ్ల క్రిందనే ఏనుగులు క్షయవ్యాధికి గురిఅయిన సంగతికి గుర్తింపువచ్చిందిట. వేదాలలో "రాజయక్ష్మ" అనే మాట వుంది. మనుస్మృతిలో, సుశ్రుతుడి వైద్యశాస్త్రంలో, దానికి ఉదాహరణలు వున్నాయి, సుశ్రుతుడు ఇది తేలికగా నయం కాని రోగం అన్నాడు.

క్షయరోగానికి గురి అయిన కొందరు సుప్రసిద్ధులలో శ్రీమతి కమలా నెహ్రూ, గణిత శాస్త్రజ్ఞుడు శ్రీ శ్రీనివాస రామానుజం అని వినికిడి. (ఇంకా ఉంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కె. కె. ఆర్. – వరంగల్

ఆడజాతి మీద అభిమానం కొద్దీ మీరు ఆడవారిని సమర్థిస్తారు. పంతం, ప్రేమ, చూపించి వల్లోవేసుకొని ఎన్ని మోసగించింది ఒక ఆడది.

అంతేనా! మరీ అంత పెద్దిగా మన్నులిన్న పాములాగా వుండి వయసూ వగలూ చూసి పోంగి పోడం మీ చేత కాని తనం చూపుతోందేగాని ఆడదాని జాణతనం చాటి చెప్పడం లేదూ?!

కె. ఎన్. ఆర్. కొట్టూరు

నేను ఒక అబ్బాయిని ప్రేమించను. ఇంకొకరితో పెళ్లి జరిగింది. నేనా అబ్బాయిని చూడనిదే వుండ లేక పోతున్నాను. నా భర్తకు అనుమానంగా వుంది. ఎలా?

ఎలా ఏమిటి భర్త కళ్లకి గంతలు కట్టి చూడు చిట్టితల్లి. ప్రియా ప్రేమా పెళ్ళి వోసారి ఆడి వోసారి కాదనుకునే చిన్నవిషయాలు కాదు. నిజంగా అంత ప్రేమించిన దానివి తెగేసి, పెళ్లి ముందో, పెళ్లి పీటలమీదో 'నాకీ పెళ్లి వద్దు మొర్రో' అనవలసింది. కాని అక్కడా అనుమానం—తీరా 'ప్రేమించిన వాడు పెళ్లాడకపోతే' అని అవునా? ... ఈ రకం దూప్లిసిటి ఎవరిలోనూ రాణించదు. . . ఇలాంటి చేతకాని వాళ్లు ఎదుటి వాటి జీవితాలు నరకప్రాయం చేస్తారు. .

వి. ఏమ్; వి. జె. కె. ఎమ్. వి.జి; చిత్తూరు

పుట్టుట గిట్టుట కొరకే గదా మరి పుట్టినది మొదలు గిట్టువరకు తాపత్రయ పడడం దేనికి?

కోరి పెంచుకున్న బాధ్యతలు పూర్తించాలి. కోరి పెంచుకున్న కష్టాలు అనుభవించాలి. కోరుకున్నా రాని చావుకోసం వేచివుండాలి. అప్పటిదాకా తాపత్రయ పడకుండా మనిషి ఏం చేస్తాడు?!

కె. వి. ఆర్. విజయనగరం

మీ హారంత సంపాదిస్తున్నారు. మీరెందుకిన్ని పనులు చేస్తారు?

బోలెడు పని వుంటేనే కద తీరి కూర్చోగలం!

జి. ఎమ్. ఎస్. పెనుమంట్ర


ఆత్మకు శరీరానికి వున్న సంబంధం ఎటువంటిది?

ఆధ్యాత్మికంగా ఆలోచిస్తుంది ఆత్మ. ఐహికంగా పోతుంది శరీరం. అందుకే దరిదాపు వాటికి మంచి—చెడుకీ వున్నలాంటి పోలికే అనిపిస్తుంది నాకు.

కె. బి. సిహెచ్ నాగర్‌కర్నూల్

ఆడవారికి వంటిల్లే పూజా మందిరం అంటాను.

అదే నిజమైతే మగవాళ్లిలా రోడ్లమీదఎక్కడా కన్పించరంటాను.


ఏదో ఒక గుడ్డ అని జ్ఞాపకం మాత్రమేనా?
లేక జ్ఞాపకం ఉంచుకోదగిన గుడ్డయా!
జ్ఞప్తి ఉంచుకోండి: నూలుమన్నిక, నూలుగట్టిదనం కలిగిన బిన్నీ కాటన్స్ మాత్రమే, విడువకుండా వాడినా కూడా, బాగా తట్టుకోగలవు.
బిన్నీ-పటుత్వంతో, తాజా ఫాషన్‌గల నూలు దుస్తులు!
బిన్నీ
BCCM-31-75 TEL

ప్ర శ్నా వ ళి

ఏ ఎస్. ఆర్. రాజమండ్రి

ఓర్పు ఎలా పెరుగుతుంది?

సహనం వల్ల.

కష్టపడి గెలిచినా ఒకొక్కప్పుడు ఆనందం మిగలదు. ఎందుచేత?

స్వార్థపూరితం అయిన విజయం తుట్ట తుదకు పరాజయం కిందే లెక్క కనుక!

కొందరి ఉపన్యాసాలు విన్నాక అభినందించాలని పిస్తుంది. కొందరికి చెప్పకుండా పచ్చెయ్య బుద్ధి వేస్తుంది ఎందుచేత!

ఆ 'కొందరినీ' వినడమే 'అభినందించడం' అని పించడం చేత!'

అతి ఖరీదైన దేదైనా వుందా?

ఎందుకు లేదు? 'అడగవలసి' రావడం కంటె ఖరీదు ఎక్కువ ఏదీ వుండదు!


ముసలితనం భయంకరం కదా?

కాదు. వెండిజుట్టును మించిన మెరుపు తీగ లుండవు (కృష్ణశాస్త్రికిలా!) అనుకుంటే ముసలి తనాన్ని మించిన అందం లేదు!

బి. ఎస్. జి. విజయనగరం

ఆడవారికి చదువుకోడానికి అవకాశలు మగవారితో సమానంగా అక్కరలేదు. చదువుకున్న ఆడదానికి సంసారం మీద శ్రద్ధ తగ్గి పోతుంది.

ఏ నిరక్షరకుక్షినో చూసి జాగ్రత్తగా పెళ్లాడు



తమ్ముడూ. అక్షరమ్ముక్క కళ్లబడపోయకు. వో అర్నెల్లలో నీ నిరక్షరాస్యతే కాదు సభ్యత సంస్కారాలకి కూడా ఐనగణ పాడించేస్తుంది! అప్పుడు తెలిసివస్తుంది. కాస్తైనా లోకజ్ఞానం ఆడదానికి అవసరం అని. చదువు సంస్కారాన్నే కాదు మనస్సుని కూడా విశాలం చేస్తుందన్న కనీసపు జ్ఞానం కూడ లేనివాళ్ళే యిలా ఆడదానికి చదువు అనవసరం అనేది.

పి.ఆర్;ఎమ్.ఆర్. మచిలీపట్నం.

మిమ్మల్ని ద్వేషిస్తూ రాసే శ్రోతలకి. ద్వేషంతో జవాబు యిస్తారా ? అభిమానం తోనా ?

చూడండి, జర్నలిజంలోకి వచ్చాక వ్యక్తిగత రాగాను రాగాలకీ, ద్వేషం యీసు అసూయలకీ అతీతం అయిపోతాం. అందుకే తిట్టినా, దీవించినా ఒక్కటే ●

అవీ ఇవీ అన్నీ

కార్టూనిస్టులకు చిట్కాలు

శ్రీ బాపు, జయదేవ్, బాబుగార్ల సహకారంతో రూపొందించబడిన ఒక ప్రత్యేక 'బ్రోచర్'లో కార్టూన్లు గీసే అభిరుచి వున్న వారికి మార్గదర్శకంగా వుండే దాదాపు పాతిక అమూల్యమైన చిట్కాలున్నాయి. ఈ చిట్కాలను 'తెలుగు కార్టూనిస్టుల సమావేశం ప్రత్యేక సంచికను 1-8-76 తేదీ తర్వాత కొన్నవారందరూ ఉచితంగా పొందవచ్చు. అంతకుముందే కొన్నవారు అందులోని 83 వ పేజీతోబాటు 50 పైసలు తపాలా బిళ్లలు జతపరచి శంకు సెక్రటరి, టి. సి. సి. 76, 3-6-21, బషీర్ బాగ్, హైదరాబాదు – 500029 కి వ్రాస్తే పంపగలరు.

తప్పు

నవల. రచన : శ్రీమతి శిఖా (గంటి) వెంకటరమణ రాజా, 160 పేజీలు, వెల : రు. 3-50. ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, రాష్ట్రపతి రోడ్డు, సికిందరాబాదు. ఎమెస్కో ప్రచురణ.

పరిణతి పొందని వ్యక్తిత్వంతో సంస్కరణ పేరిట విధవా వివాహం చేసుకుని తర్వాత తనలోని స్వార్థాన్ని జయించలేక తానుతప్పుచేశాననే అభిప్రాయంతో దాన్ని కొంతలో కొంతైనా సరిదిద్దుకోవాలనే ఉద్దేశ్యంతో తనని నమ్మినవారి జీవితాలలో కల్లోలాన్ని సృష్టించి ఆత్మద్రోహానికి పాల్పడ్డ చటర్జీ (బలరామ్)లాంటి వ్యక్తులు సమాజంలో చాలామందే ఉంటారు. వ్యక్తిత్వంలేని సంస్కరణలు, సంస్కారం లేని ఆదర్శాలు ఆత్మహత్యా సదృశాలేనన్న నిజాన్ని రచయిత్రి ఈ నవలలో చక్కగా చిత్రీకరించారు.

మీరూ మీ ఆరోగ్యం


రచన : డాక్టర్ యలమంచిలి శివాజీ. కమెండో వారపత్రికవారు ప్రచురించిన ఈ పుస్తకంలో మానవ శరీర నిర్మాణం, వ్యాధులు, కుటుంబ నియంత్రణ, బాలనేరస్తులు, ఆహార పదార్థాల విలువలు, కల్తీ, అలవాట్లు వ్యసనాలు, ప్రథమ చికిత్సా పద్ధతులు, లైంగిక విజ్ఞానం, రక్తపోటు, బరువు, రక్తవిలువలు, ప్రసవ దినమును నిర్ణయించే పట్టికలు ఉన్నాయి. 252 పేజీలుగల ఈ పుస్తకం అమ్మకానికి మాత్రంకాదు !

మాలిక

కథా సంకలనం : నల్లగొండ యువ రచయితల సమితి దశమ వార్షికోత్సవసందర్భంగా వెలువరించిన ఈ కొత్త కథా సంకలనంలో హోమామూలు (మనిషి) కథ, వెలుగు చూపిన చీకటి, అంతరాలు తేడాలు, గాంధినగరం, వ్యత్యాసాలు, న్యాయానికి నెత్తురులేదు, ఆవిడభర్త పెళ్లి, చాపులో సుఖం అన్న ఎనిమిది కథలున్నాయి. 88 పేజీలుగల ఈ పుస్తకం వెల మూడు రూపాయలు.

త్వరలో వ్యక్తిత్వం లేని వ్యక్తి పెద్ద కథ

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna




ఈ రోజుల్లో తలనొప్పి అంటే మాటలా!

సాలోఫేన్‌ను వాడండి. అమోఘంగా నొప్పులను నివారించే విశిష్టమైన మాత్ర. వెల అతిచౌక

మంచి నొప్పుల నివారిణి సాలోఫేన్‌ను గమనించండి. దీనిలో రెండు మందులు అమోఘంగా
నొప్పులను పోగొట్టేవి చేరివున్నాయి—ఆస్ప్రిన్, ఫెనాసిటిన్—అయినప్పటికీ
వెల మాత్రము 7 పైసలే ఒక మాత్ర. సాలోఫేన్ అతిశీఘ్రంగా,
తలనొప్పులకు జలుబులకు పండ్లనొప్పి, ఫ్లూ జ్వరాలకు
కండరానొప్పులకు ఉపశమనం కల్గిస్తుంది.
సాలోఫేన్ నొప్పుల నివారిణి మాత్రలు—మీకెరుకైన
ఇంటింటా ప్రసిద్ధిపొందిన అమృతాంజన్
లిమిటెడ్ వారి తయారీ.

అమృతాంజన్ లిమిటెడ్‌వారి నమ్మకమైన తయారీ

సాలోఫేన్
అమోఘమగు నిరపాయకరమైన నొప్పి నివారిణి


ఐటెక్స్
సౌందర్య సాధనములు
EYETEX 4 IN 1 BINDI
EYETEX
REGD.
EYETEX BINDI
EYETEX KUMKUM PASTE 11 IN 1
EYETEX DELUXE BINDI PENCIL
ARAVIND LABORATORIES MADRAS-600 033